ప్రజాశక్తి

గురువారం 14 మార్చి 2024 8 పేజీలు





గుంటూరు పల్నాడు

ఎన్నికలకు ముందస్తు కసరత్తు

- నిబంధనల అమలుకు అధికారుల దృష్టి
- గుంటూరు,పల్నాడు జిల్లాల్లో వేగం పుంజుకున్నఏర్పాట్లు
- అన్ని నియోజకవర్గాల్లో పారామిలటరీ బలగాల మార్చ్‌ఫాస్ట్



పల్నాడు జిల్లాలో బలగాలకు ఆదేశాలిస్తున్న ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రానున్న సాధారణ ఎన్నికల నిర్వహణపై ముందస్తు ఏర్పాట్లను అధికారులు ముమ్మరం చేశారు. గుంటూరు, నర్సరావుపేట లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన కసరత్తు చురుగ్గా సాగుతోంది. రెండురోజుల్లో ఎన్నికల షెడ్యూలు విడుదల అవుతుందన్న సమాచారంతో అధికారులు తమ ప్రక్రియను వేగిరపర్చారు.

సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు వెలువడటానికి సమయం ఆసన్నం కావడంతో శాంతిభద్రతల పరిరక్షణ దిశగా పోలీసు శాఖ చర్యలను ప్రారంభించింది. ఆయాపోలీసు స్టేషన్ల పరిధిలో రౌడీషీటర్లకు అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు.ఇప్పటికే వివిధ పట్టణాలు, మండల కేంద్రాలు, సమస్యాత్మక ప్రాంతాల్లో పారా మిలటరీ అధికారులతో మార్చ్‌ఫాస్టు నిర్వహిస్తున్నారు. గుంటూరు, పల్నాడు జిల్లాలకు ప్రత్యేక పోలీసు బలగాలు ఇప్పటికే చేరుకున్నాయి. కేంద్రం నుంచి సిఐఎస్‌ఎఫ్, సిఆర్‌పిఎఫ్ బలగాలు ఇంకా రానున్నాయని అధికారులు తెలిపారు. మరో వైపు షెడ్యూలు వెలువడిన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియామవళి వస్తుండటంతో ఈమేరకు రాజకీయపార్టీలకు చెందిన పోస్టర్లు,ఫ్లెక్సీలు, బ్యానర్లు, హోర్డింగ్స్, కట్ అవుట్‌లు తొలగించడానికి కార్యచరన రూపొందిస్తున్నారు. రాజకీయ ప్రముఖుల విగ్రహాలకు కూడా ముసుగులు వేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఓటర్ల జాబితాలకు సంబంధించి స్పెషల్ సమ్మరీ రివిజన్ -2024లో భాగంగా తుది ప్రచురణ తరువాత దాఖలైన దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. గుంటూరు జిల్లాలో ఫారం-6 , 7, 8లకు సంబంధించి ఇప్పటి వరకూ అందిన 81,505 దరఖాస్తులలో 74,385 పరిష్కరించారు. మిగతావి ఎన్నికల రిటర్నింగ్ అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్నాయి.

పల్నాడు జిల్లాలో 56,052 దరఖాస్తులు రాగా 32,540 సక్రమంగా ఉన్నట్టు గుర్తించి పరిష్కరించారు. 13,255 దరఖాస్తులు తిరస్కరించారు. 7,263 దరఖాస్తులు అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. నామినేషన్ ప్రక్రియ

▶ 2లో



మాట్లాడుతున్న రమాదేవి

సమానత్వం కోసం పోరాడాలి

మహిళా దినోత్సవంలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి

ప్రజాశక్తి-తాడేపల్లి

సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు పురుషులతో పాటు సమానత్వం కోసం కృషి చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రకాష్‌నగర్ సిఐటియు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. సభకు అంగన్‌వాడీ యూనియన్ నాయకులు తబిత అధ్యక్షత వహించారు. రమాదేవి మాట్లాడుతూ వేతనాల విషయంతో పాటు ఒకే పని చేస్తున్న అనేక రంగాల్లో నేటికీ మహిళలకు, పురుషులకు వ్యత్యాసం చూపిస్తున్నారని అన్నారు. మహిళలపై లైంగిక దాడులు, అత్యాచారాలు, దౌర్జన్యాలు ఇటీవల కాలంలో పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజం అభివృద్ధి చెందుతున్న దశలో మహిళలపై అదేస్థాయిలో దాడులు కూడా జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు పని గంటల పోరాటంలో ముందుండి ఎనిమిది గంటలు పని దినాలు సాధించడంలో అగ్రభాగాన నిలిచారని కొనియాడారు. అదే స్ఫూర్తితో ప్రస్తుత సమస్యలపైనా పోరాడాలన్నారు.

▶ 2లో



మాట్లాడుతున్న వి.శివనాగరాణి.. నూతన కార్యదర్శిగా ఎన్నికైన జి.రవిబాబు

తీవ్ర సంక్షోభంలో వ్యవసాయ రంగం

వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి శివనాగరాణి

వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా నూతన కార్యదర్శిగా రవిబాబు ఎన్నిక

ప్రజాశక్తి-సత్తెనపల్లి

వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా జి.రవిబాబు ఎన్నికయ్యారు. బుధవారం స్థానిక పుతుంబాక భవన్లో సంఘం జిల్లా విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షులు కె.రోశయ్య అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి.శివనాగరాణి మాట్లాడుతూ వ్యవసాయం తీవ్రమైన సంక్షోభంలో ఉందని, భూముల నుండి రైతులను, కూలీలను తరిమేసి వాటిని కార్పొరేట్లకు కట్టబెట్టడానికి మోడీ ప్రభుత్వం పూనుకుందని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా గురువారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఢిల్లీలో భారీ సభ, ర్యాలీ, వీటికి సంఘీభాంగా జిల్లా, మండల కేంద్రాల్లో ఆందోళనలు జరుగుతాయని చెప్పారు. ఈ ఆందోళనల్లో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ చట్టాన్ని పట్టణ ప్రాంతాలకు కూడా విస్తరింపజేయాలని, ఏడాదిలో 200 పనిదినాలతోపాటు రోజు కూలి రూ.600 అమలు చేయాలని డిమాండ్ చేశారు. రవిబాబు మాట్లాడుతూ వ్యవసాయ కూలీల్లో 70 శాతం మహిళలేనని, వారిని సరైన కూలి దక్కాలని అన్నారు. వారి సమస్యలపై ప్రత్యేకంగా పోరాడతామన్నారు. ఈ సందర్భంగా సంఘానికి ఇప్పటి వరకూ కార్యదర్శిగా పని చేయడంతో పాటు 36 ఏళ్లుగా వ్యవసాయ కార్మిక ఉద్యమంలో పని చేసిన ఎ.లక్ష్మీశ్వరరెడ్డికి సమావేశం ధన్యవాదాలు తెలిపింది. సమావేశంలో నాయకులు కె.నాగేశ్వరరావు, జె.భగత్, డి.అప్పారావు, కె.నాగేశ్వరరావు, డి.పేతురు, ఎ.వెంకటేశ్వర్లు, షేక్ ముస్తఫా, బి.బాలకోటయ్య, టి.రాము, బి.వెంకటేశ్వర్లు, ఎన్.వెంకటేశ్వరరాజు, జె.రాజకుమార్ పాల్గొన్నారు


కుటుంబాలను చిదిమేస్తున్న అప్పులు



నాగమణి మృతదేహం

భార్య మృతి - చికిత్స పొందుతున్న తండ్రి, కుమార్తె - తెనాలిలో విషాదం

వార్త మెయిన్‌లో





చికిత్స పొందుతున్న శివశంకరరావు, చంటి హారిక

ఔషధాలు ఎందుకు విఫలమవుతున్నాయ్..

కారణాలపై పరిశోధనలు అవసరం : వీసీ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తయారు చేసే ఔషధాలు తరచూ విఫలం అవ్వడానికి గల కారణాలను యువ ఫార్మసిస్టులు పరిశోధించాలని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వీసీ పి.రాజశేఖర్ సూచించారు. వర్సిటీలోని ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో 'కరెంటు డ్రగ్ డెలివరీ టెక్నాలజీస్ - ఇన్నోవేషన్స్ అండ్ అప్లికేషన్స్' అంశంపై రెండ్రోజుల జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. వీసీ మాట్లాడుతూ ఔషధాల తయారీకి ప్రాచీన మార్గాలను అనుసరించాలని సూచించారు. సదస్సుకు ముఖ్య ఉపన్యాసకులుగా పాల్గొన్న ఫార్మాసూటికల్ ఎక్స్ పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.రాజభాను మాట్లాడుతూ అంతర్జాతీయ ఔషధ ఎగుమతుల్లో భారతదేశ స్థానాన్ని ప్రాముఖ్యతను వివరించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ చిన్నారులకు ఆమోదించే ప్రతి మూడు వాక్సిన్లలో ఒకటి భారతదేశ ఉత్పత్తి చేస్తుందని అన్నారు. ఆఫ్రికాకు సరఫరా అయ్యే 50 శాతం పైగా జనరిక్ ఔషధాలను మన దేశం ఎగుమతి చేస్తోందన్నారు. హైదరాబాదులోని నైపర్ నుంచి వచ్చిన డిపార్ట్మెంట్ ఆఫ్ బయోలాజికల్ సైన్సెస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గోడుగు

▶ 2లో



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ పి.రాజశేఖర్, ఇతర అతిథులు



వివరాలు వెల్లడిస్తున్న సిఐ కృష్ణారెడ్డి

రద్దీ ప్రాంతాల్లో జనంలో దూరి.. చోరీ..

పలు చోరీ కేసుల్లో ఇద్దరు అరెస్టు

రూ.10.60 లక్షల ఆభరణాలు స్వాధీనం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జనం రద్దీగా ఉండే ప్రాంతాల్లో మహిళల మెడల్లోని ఆభరణాలు, బ్యాగుల్లోని డబ్బును అపహరించే కేసుల్లో ఇద్దరు మహిళల్ని నరసరావుపేట వన్‌టౌన్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఈ మేరకు వివరాలను సిఐ సిహెచ్ కృష్ణారెడ్డి వెల్లడించారు. ఈనెల 6న చిలకలూరిపేటకు చెందిన ఇట్లాపురం షహనాజ్ అనే యువతి వినుకొండలో శుభకార్యానికి వెళ్లి వస్తున్న క్రమంలో పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్‌లో తన బ్యాగ్‌లోని రూ.10.60 లక్షల


▶ 2లో



రంజాన్ వేళలు

ఇఫ్తార్ (గురువారం సాయంత్రం) : 6.23

సహరీ (శుక్రవారం ఉదయం) : 5.00



'ఆధునిక దేవాలయాలు సచివాలయాలు'

ప్రజాశక్తి - మాచర్ల

సచివాలయాలు ప్రజలకు సేవలు అందించే ఆధునిక దేవాలయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామ క్రిష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో రూ 40.80 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం కొత్తూరు-7వ మైల్ గ్రామం వరకు నూతనంగా నిర్మించే రహదారి పనులకు ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామ క్రిష్ణారెడ్డి భూమి పూజ గావించారు. 7వ మైల్ గ్రామం నందు నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి బోరును రామక్రిష్ణారెడ్డి ప్రారంభించారు.

'బిజెపి బెదిరింపు రాజకీయాలు'

ప్రజాశక్తి - వినుకొండ

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బెదిరింపు, బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తూ అన్ని రాజకీయ పార్టీలను తమ వైపు తిప్పుకుంటోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. బుధవారం వినుకొండలో పల్నాడు జిల్లా సిపిఐ జనరల్ బాడీ సమావేశానికి విచ్చేసిన సంద ర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా అమరావతి రాజధాని కోసమే రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలతో కలిసి తాము ఉద్యమం చేశామన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్, పోలీసు రాజ్యం నడుపుతూ. వివిధ రాజకీయ పార్టీలపై దాడులు చేయిస్తూ కాలం గడుపుతున్నారన్నారు.

నేటి 'నవోదయం'కు సెలవు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కలెక్టరేట్ లో ప్రతినెలా నిర్వహించే 'నవో దయం' కార్యక్రమం ఇతర కార్యక్రమాల నేపథ్యంలో సెలవు ప్రకటించారు. ఈ మేరకు నవోదయం నోడల్ అధికారి కె. సంజీవరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కవ్వింపు చర్యలతో ఘర్షణ వాతావరణం

ప్రజాశక్తి - వినుకొండ

వైసిపి, టిడిపి గ్రూపుల ఘర్షణతో పట్టణంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. బుధవారం నరసరావుపేట రోడ్డులోని గంగినేని కళ్యాణ మండపంలో టిడిపి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీకష్ణదేవరాయులు, మాజీ ఎమ్మెల్యేలు మక్కెన మల్లికార్జునరావు, జీవి ఆంజనేయులు పాల్గొన్నారు. టిడిపి శ్రేణులు ర్యాలీగా వస్తుండగా అధికార పార్టీ రాత్రికి రాత్రి జాతీయ రహదారిపై మాజీ సీఎం రోశయ్య విగ్రహం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విగ్రహావిష్కరణకు వచ్చారు. అదే సమయంలో ఎంపీ, మాజీ ఎమ్మెల్యేలు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు ర్యాలీగా వెళుతున్నారు. ఈ క్రమంలో ఇరుపార్టీల వారు చేతుల్లో ఉన్న జెండాలు ఊపుకుంటూ వెళుతుండగా ఒకవైపు వర్గీయులు మాటలతో రెచ్చగొట్టడం దీంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఒక గ్రూపు కర్రలతో దాడి చేయబోగా సమాచారం తెలుసుకున్న పోలీసులు



రంగ ప్రవేశం చేసి పట్టణ సిఐ సాంబశివరావు ఆధ్వర్యంలో పరిస్థితిని అదుపు చేశారు. ఎంపీ లావు శ్రీకష్ణదేవరాయలు, మాజీ ఎమ్మెల్యేలు మక్కెన మల్లికార్జునరావు, జీవి ఆంజనేయులను అక్కడనుండి పంపించారు. గతంలో జరిగిన కవింపు చర్యలు, ఇరు పార్టీల మధ్య ఘర్షణలు, పోలీసులు గాలిలోకి కాల్పులు లాంటి సంఘటనలు పట్టణ ప్రజల్ని భయాందోళనకు గురిచేశాయి.

స్వచ్ఛత ఉద్దమీయోజన లబ్దిదారుతో ముఖాముఖి

ప్రజాశక్తి-గుంటూరు

భారత ప్రధాని నరేంద్రమోదీ బుధవారం న్యూఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వెనుకబడిన తరగతుల ఔట్ రీచ్ కార్యక్రమంలో గుంటూరు కాకుమానువారితోటకు చెందిన స్వఛ్ఛత ఉద్దమీ యోజన లబ్ధిదారు ఆదిపూడి ముత్తమ్మతో ముఖాముఖి సంభాషించారు. కలెక్టరేట్ ఎస్ఆర్ శంకరన్ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ శాఖ సెక్రటరీ హర్షవర్ధన్, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ మేనేజింగ్ డైరక్టర్ గంధం చంద్రుడు, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సామాజిక న్యాయ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు జూపూడి ప్రభాకర్, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం , మినిస్టర్ ఆఫ్ సోషల్ జస్టీస్ అండ్ ఎంపవర్మెంట్ డీజీఎం సపన్ బారువా పాల్గొన్నారు. తొలుత ప్రధాన మంత్రి పీఎం సూరజ్ జాతీయ పోర్టల్‌ను, అణగారిన వర్గాలు ఎస్సీ, ఓబీసీ, సఫాయి కర్మచారిలకు రుణాల మంజూరు పథకాన్ని , పారిశుధ్య కార్మికులు, సెప్టిక్ ట్యాంక్ వర్కర్లకు ఆయుష్మాన్ హెల్త్ కార్డులు, పీపీఈ కిట్ల పంపిణీని రిమోట్ ద్వారా లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మోది ఆదిపూడి ముత్తమ్మతో మాట్లాడుతూ పదేళ్లుగా పౌరుల జీవితాల్లో సానుకూల మార్పులు, మహిళల గౌరవం, శ్రేయస్సు కోసం కృషి చేస్తోందన్నారు. స్వఛ్ఛత ఉద్దమీ యోజన పథకం ద్వారా ముత్తమ్మ లబ్ధి పొందిన విధానం, కలిగిన ప్రయోజనాలు, కుటుంబ పరిస్థితులు, ఇతర ప్రభుత్వ పథకాల లబ్ధి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముత్తమ్మ మాట్లాడుతూ రోడ్డు మీద చెత్త ఏరు



డ్వాక్రా సంఘాలకు మెగా చెక్కు అందజేస్తున్న కలెక్టర్

కొని బతికేవాళ్ళమని, ఇప్పడు నేను ఇక్కడకు వచ్చి మాట్లాడే స్థాయికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. స్వఛ్ఛత ఉద్దమీ యోజన పథకం ద్వారా 17 లక్షలు విలువైన డిస్లీడింగ్ వాహన యజమాని కావడంపై ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌ెండ్డి, స్వచ్ఛాంధ్ర కార్పరేషన్ మేనేజింగ్ డైరక్టర్ గంధం చంద్రుడు , సోషల్ వెల్ఫర్ శాఖ సెక్రటరీ హర్షవర్ధన్, సామాజిక న్యాయ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు జూపూడి ప్రభాకర్ అనంతరం ఎన్ఎస్ఎఫ్డీసీ, స్త్రీనిధి రుణాలు, పీఎం సూరజ్ యుఎన్వై పథకం ద్వారా 218 మంది డ్వాక్రా సంఘాలకు మంజూరు చేసిన రూ.1,33,51,900 చెక్కును, పారిశుధ్య కార్మికులు, సెప్టిక్ ట్యాంక్ వర్కర్లకు ఆయుష్మాన్ హెల్త్ కార్డులు, పీపీఈ కిట్ లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర శాలివాహన కార్పోరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, విభిన్న ప్రతిభా వంతుల సహాయక కార్పోరేషన్ చైర్మన్ ముంతాజ్ పఠాన్ పాల్గొన్నారు.

ప్రగతి నగర్‌లో ఐద్వా జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు: స్థానిక ఇన్నర్ రింగురోడ్డులోని ప్రగతి నగర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం, ఐద్వా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక మహిళా సంఘం సభ్యులు ఐద్వా జెండా ఆవిష్కరించారు. ఐద్వా నగర అధ్యక్షులు జి.రమణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నా, చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం ఉండట్లేదని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదిస్తూనే 2029 సంవత్సరం నుంచి అమలు పరుస్తామని చెప్పటం మహిళలను మోసం చేయడమే అవుతుందన్నారు. సిఐటియు నాయకులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై వేధింపులు,



కార్యక్రమంలో మాట్లాడుతున్న రమణ

అత్యాచారాలు పెరిగిపోయాయని, మహిళా స్వేచ్ఛను హరిస్తూ మహిళా సాధికారత కోసం మా ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో ఐద్వా ప్రగతినగర్ అధ్యక్ష, కార్యదర్శులు ఓబులేశ్వరి, ఫాతిమా బేగం, సుహాసిని, కుమారి, సూర్యకుమారి, కోటేశ్వరి, లక్ష్మి పాల్గొన్నారు.

ఎన్నికలకు ముందస్తు కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

ముందు రోజు వరకు కొత్త ఓటర్లకు దరఖాస్తులు స్వీకరించే అవకాశం ఉన్నందున ఇప్పటికి అధికారులకు దరఖాస్తులు సమర్పిస్తున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియామవళి రాగానే ఫ్లైయింగ్ స్వాడ్, మైక్రో అబ్జర్వర్స్‌ను ఏర్పాటు చేసి నిబంధనలు ఖచ్చితంగా అమలుకు చర్యలు తీసుకునేందుకు కార్యచరణ రూపొందిస్తున్నారు.

ఇప్పటికే గుంటూరు, పల్నాడు జిల్లాలకు ఎన్నికల సామాగ్రి పూర్తిస్థాయిలో చేరుకుంది. షెడ్యూలు విడుదల అయిన వెంటనే సి.విజిల్ యాప్‌ను అందుబాటులోకి తేనున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఈ యాప్ ద్వారా సమాచారం తెలుసుకునే అవకాశం కల్పించారు. అలాగే ఆయా నియోజకవర్గాలకు చెందిన ప్రిసైడింగ్ అధికారులు , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు , సెక్టోరల్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు కంట్రోల్ యూనిట్లు, ఈవియంలు, వీవీ ప్యాట్లపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఇప్పటికే చేపట్టారు. కంట్రోల్ యూనిట్లు, ఈవియంలు,



గుంటూరులో సమస్యాత్మక వ్యక్తులకు కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు

వీవీప్యాట్లు నియోజకవర్గాల్లో అవగాహన కోసం మాత్రమే ఉపయోగించనున్నట్లు గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి తెలిపారు. ఈ ఓటింగ్ పరికరాలు పోలీసు బందోబస్తుతో ఆయా నియోజకవర్గాలకు తరలిస్తున్నారు. అవగాహన కార్యక్రమాలు పూర్తయిన తరువాత ఈ ఓటింగ్ యంత్రాలను ప్రత్యేకంగా భద్రపరచడం జరుగుతుందని తెలుపుతూ, వీటిని ఓటింగ్ కోసం వినియోగించడం జరగదని తెలిపారు. గుంటూరు,నర్సరావుపేటలో జిల్లా స్థాయిలో కంట్రోలు రూమ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. కంప్లైయిట్ మేనేజ్మెంట్, రిపోర్టింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్, సోషల్ మీడియా సెల్ ఏర్పాటు, ఎన్ఫోర్స్మెంట్ ఎజెన్సీలకు నోడల్ అధికారుల నియమించారు.

ఔషధాలు ఎందుకు విఫలమవుతున్నాయ్..

(మొదటి పేజీ తరువాయి)

చంద్రయ్య మాట్లాడుతూ కేన్సర్ చికిత్సకు ఉపయోగించే హాన్ఫోటెరిషియన్-బి అనే ఔషధాన్ని లైపోస్మల్ ఫార్ములేషన్‌గా ఇవ్వడం వల్ల కిడ్నీలకు కలిగే దుష్పరిమానాన్ని తగ్గించవచ్చని అన్నారు. అనంతరం వివిధ అంశాలపై రిజిస్ట్రార్ బి.కరుణ, ఒఎస్‌డి కె.సునీత, డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీ సీనియర్ సైంటిస్ట్ క్లినికల్ స్ట్రాటజీ ఎక్స్పర్ట్ డాక్టర్ జగన్మోహన్ సోమగోని మాట్లాడారు. సదస్సు డైరెక్టర్ ఎ.ప్రమీలరాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ డి.రవిశంకర్‌రెడ్డి, జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ యు.అన్నపూర్ణ, డాక్టర్ కె.సుజనా, డాక్టర్ గాయత్రి రమ్య, కోశాధికారి కె.విజయ కిషోర్, డాక్టర్ పి.రవి పాల్గొన్నారు.



శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రి విడదల రజిని తదితరులు

అన్నదాన సత్రం నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

స్థానిక అమరావతి రోడ్డులో రూ.1.05 కోట్ల నిధులతో నూతనంగా చేపట్టిన అన్నదాన సత్రం భవన నిర్మాణానికి మంత్రి విడదల రజిని బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమరావతి రోడ్డులోని అన్నదాన సత్రాన్ని గత పాలకులు ఆదాయ వనరుగా చూశారే తప్ప.. మంచి చేద్దామని ఏనాడు ఆలోచించలేదని అన్నారు. పేదలకు అన్నంపెట్టే అన్నదాన సత్రం సొమ్మును కాజేశారని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నదాన సత్రం ఆదాయన్ని జాగ్రత్త చేసి, ఆ నిధులకు తోడు ప్రభుత్వ సాయంతో గొప్ప భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు ,స్థానిక కార్పొరేటర్ వంగల వలిహేమలతారెడ్డి, కార్పొరేటర్లు గోపి శ్రనివాస్, బోడపాటి కిషోర్, అన్నదాన సత్రం చైర్మన్ పోకల వసంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - తుళ్లూరు

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని, రానున్న ఎన్నికల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ ఇ.అశోక్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. రాజధాని ప్రాంతం మందడంలోని డి ఎస్ పి కార్యాలయం వద్ద సబ్ డివిజన్ పరిధిలోని రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అలజడులు,దాడులు చేయ డానికి అవకాశం ఉన్న అనుమానాస్పద వ్యక్తులపై పోలీస్ సిబ్బంది నిఘా వుంచి సమాచారం అందించాలని చెప్పారు. సెంట్రల్ ఆర్మ్డ్ ఫోర్స్,స్థానిక పోలీస్ సిబ్బంది మంగళవారం రాత్రి తుళ్లూరులో కవాతు నిర్వహించినట్లు సిఐ షేక్ సుభాని చెప్పారు.

రద్దీ ప్రాంతాల్లో జనంలో దూరి.. చోరీ..

(మొదటి పేజీ తరువాయి)

విలువచేసే 213 గ్రాముల బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు గుర్తించి అదేరోజు స్థానిక వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం జగనన్నకు చెబుదాంలో కూడా ఫిర్యాదు చేశారు. ఎస్పీ, డీఎస్పీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు సిసి కెమెరాలను పరిశీలించి చోరీకి పాల్పడింది మహిళలని నిర్ధారించుకున్నారు. గుంటూరు, బాపట్ల, ఒంగోలు, ప్రాంతాల్లో ఇదే తరహా నేరాలకు పాల్పడుతున్న బాపట్ల జిల్లా ఈపూరుపాలెం మండలం, తోటవారిపాలెం, గుంటూరు రూరల్ ఏటుకూరుకు చెందిన కుంజా లక్ష్మీ, యశోదలపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం చిలకలూరిపేట రోడ్డులో సాధారణ తనిఖీలు చేస్తున్న పోలీసులకు అనుమానస్పదంగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకుని విచారణ చేశారు. దీంతో పలు కేసుల్లో వీరే నిందితులుగా నిర్ధారించి అరెస్టు చేశారు. వారి నుండి తాజా చోరీలో బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.

సమానత్వం కోసం పోరాడాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల జరిగిన అంగన్‌వాడీ పోరాటంలో చూపిన తెగువ, ధైర్యం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర నాయకులు డి.శ్రీనివాసకుమారి, పట్టణ కార్యదర్శి పి. గిరిజ, అంగన్‌వాడీలు సుజాత, కోటేశ్వరమ్మ, శశిరాణి పాల్గొన్నారు.

గుండిమెడ, చిర్రావూరు ఆర్‌సిఎం చర్చిలకు విరాళం



గుండిమెడలో చిరు వ్యాపారులకు బండ్లు పంపిణీ చేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్, కొమ్మారెడ్డి కిరణ్

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్: చిరు వ్యాపారులకు 8 టిఫిన్ బండ్లు,7 తోపుడు బండ్లు,2 బడ్డీ కోట్లు,8 బ్యాటరీ పవర్ స్ప్రేర్ పంపులు అందచేత పెమ్మసాని చంద్రశేఖర్ చేతుల మీదగా అందజేసిన కొమ్మారెడ్డి కిరణ్ తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితో టిడిపి తాడేపల్లి మండలం రూరల్ మాజీ అధ్యక్షులు కొమ్మా రెడ్డి కిరణ్ ఆర్థిక సహకారంతో విరాళం కింద గుండిమెడ ఆర్.సి.యం చర్చికి 3 లక్షలు, చిర్రావూరు ఆర్.సి.ఎం చర్చికి రూ.50,000 టిడిపి గుంటూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్ర శేఖర్ చేతుల మీదగా చర్చి పెద్దలకు అందజేశారు. గుండి మెడ లో చిరు వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులకు 8 టిఫిన్ బండ్లు, 7 తోపుడు బండ్లు,2 బడ్డీ కోట్లు,8 బ్యాటరీ పవర్ స్ప్రేర్ పంపులు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి,జనసేన తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు,సామల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు.,టిడిపి గుండిమెడ గ్రామ్ పార్టీ అధ్యక్షులు చిగురుపాటి సుబ్బారావు,నామ తోటి రాంబాబు, అనుమోలు ఆంజనేయులు, అనుమోల సాంబశివరావు,కాసర నేని అంకినీయుడు, కొమ్మారెడ్డి వెంకటేశ్వరరావు (బుజ్జి) అనుమోలు వెంకయ్య పాల్గొన్నారు.

కెఎల్‌యు విద్యార్థులకు ఓటుపై అవగాహన

ప్రజాశక్తి -తాడేపల్లి రూరల్

గత ఐదేళ్ల కాలంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం యువతకు ఏమి ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని టిడిపి గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రశ్నించారు.రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు సీఎం అవడానికి గల ఆవశ్యకతను వివరిస్తూ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా 'మై ఫస్ట్ ఓటు టూ సీబీఎన్' ఈవెంట్ కార్యక్రమం బుధవారం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీ ఎదుట గుంటూరు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు.

28 అంశాలకు ఏకగ్రీవ ఆమోదం

ప్రజాశక్తి - మాచర్ల

బుధవారం ఉదయం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో చైర్‌పర్సన్ మాచర్ల చినఏసోబు అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. సమావేశంలో ఎజెండా యందలి 28 అంశాలను హాజరైన సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. మంచినీటి సరఫరా, ఇంజనీరింగ్ విభాగానికి చెందిన పలు అంశాలకు ఆమోదం లభించింది. బడ్జెట్‌లో ఆమోదం పొంది, రాబోయే సంవత్సరంలో జరపాల్సిన లావాదేవిలకు పరిపాలన పరమైన ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోలూరి నరసింహరావు, కమిషనర్ దేవళ్ళ వెంకటదాసు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను శ్రద్ధతో చేయండి

పారిశుద్ధ్య పనులతో ప్రజారోగ్యం ముడిపడి ఉందన్న అంశాన్ని గమనించి సదరు పనులను శ్రద్ధతో నిర్వహించాలని కమిషనర్ దేవళ్ళ వెంకటదాసు వర్కర్స్‌కు సూచించారు. బుధవారం పట్టణంలో సిబ్బంది చేపట్టిన పారిశుద్య పనులను పర్యవేక్షించారు.

వాటర్ ప్లాంట్స్‌కు మన్నవ విరాళం



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

హిందూపురం నియోజకవర్గంలో రూ. 40 లక్షల విలువైన నాలుగు వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేసినట్టు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ తెలిపారు. మొరంపల్లి, కోడూరు గ్రామాల్లో రెండు వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశామన్నారు. హిందూపురం పట్టణంలోని మద్దిరెడ్డిపల్లిలో, పోచనపల్లిలో రెండు వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయటం జరిగింది. ఈ 4 వాటర్ ప్లాంట్లను హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ భార్య నందమూరి వసుంధర దేవి బుధవారం ప్రారంభించారు.

పల్నాడు తెలుగు మహిళా కార్యదర్శిగా అనురాధ

ప్రజాశక్తి - మాచర్ల

తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా తెలుగు మహిళా కార్యదర్శిగా స్థానిక నాయకురాలు పి. అనురాధను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు బుధవారం ఉత్తర్వులు జారి చేశారు. మాచర్లకు చెందిన ఎస్‌సి నాయకులు మాచర్ల వాసును జిల్లా ఎస్‌సి సెల్ కార్యనిర్వహక కార్యదర్శిగా నియమించారు.



మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 1,20,628
మిర్చి ఎగుమతి	: 1,41,742
మిర్చి నిల్వ	: 85,744

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,000 - 19,500
నెం.5	10,000 - 17,000
273	11,000 - 14,500
341	9,500 - 19,000
4884	9,000 - 14,000
సూపర్ 10	15,500 - 15,000
నాన్ ఎసి	
తేజ	8,000 - 20,500
బడిగి	9,000 - 19,000
దేవనూరు డీలక్స్	10,000 - 20,500
తాలుకాయలు	5,000 - 12,500

ప్రకటన
మహారాజశ్రీ సివిల్ జడ్జీ (సీనియర్ డివిజన్)
మంగళగిరి
ఇ.పి.నెం: 25/2022 ఇన్ ఓ.యస్.నెం: 74/2008
బిట్వీన్:
పైయిడిముక్కల నిర్మల ...డి.హెచ్.ఆర్
అండ్
నూతక్కి జోసెఫ్ మరియు 6 గురు ...జె.డి.ఆర్స్.
టు:
నూతక్కి శశికళ
తండ్రి: రాజారావు వురఫ్ జిన్నా(లేటు)
డోరు నెం.5-572, బాప్టిస్టుపేట, న్యూ మంగళగిరి, మంగళగిరి టౌన్, గుంటూరు జిల్లా.

పై నెంబరు ఇ.పి.లో జె.డి.ఆర్. అనే నీకు నోటీసు నిమిత్తం శ్రీ కోర్టు వారు నోటీసులు పంపు నిమిత్తం శ్రీ కోర్టువారు నోటీసులు పంపించినను అందుకొనక కాలయాపన చేస్తూన్నారు. కావున శ్రీ కోర్టువారు జె.డి.ఆర్. అయిన నీకు దావా సమన్లు ఈ ప్రజాశక్తి న్యూస్ పేపరు పబ్లికేషన్ ద్వారా అమలు నిమిత్తం ఆర్డర్ వేసినారు. కావున పై జె.డి.ఆర్. ఏమయిన ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు ఎదుట ది.22-04-2024వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు హాజరై, తెలుపుకోవలెను. లేనిచో పై నెంబరు ఇ.పి.లో మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఇట్లు
మంచికలపూడి బాలయ్య,
అడ్వకేట్, మంగళగిరి,
సెల్:9396593829.
మంగళగిరి
ది.14-03-2024

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపర్ ప్రకటన జారీ చేయడమైనది. పల్నాడు జిల్లా నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామ కాపురస్తుడు అయిన భీరవల్లి కనికి రెడ్డి S/o సత్యనారాయణ రెడ్డి క్రింద తెలిపిన వ్యక్తుల పైన 1) వట్టి అంకిరెడ్డి, 2) గలభా బాపయ్య, 3) మారెళ్ల లచ్చిరెడ్డి, 4) దోరెడ్ల రమాదేవి, 5) వజ్రాల వీరారెడ్డి, 6)అల్లు జయరామిరెడ్డి, 7)మందపాటి శ్రీనివాస రెడ్డి, 8)మందల వెంకటేశ్వర రెడ్డి, 9)కొల్లి కోటిరెడ్డి, 10) మందల శ్యామల దేవి అను వారల వద్ద వ్యాపార నిమిత్తం ఋణములు పొంది తీర్చలేనందున నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు ఐ.పి నెం. 10/2024 దాఖలు చేసుకొని ఉన్నాడు. అది మీకు నోటీసు నిమిత్తం శ్రీకోర్టు వారు 21-03-2024 వాయిదా వేసి ఉన్నారు. కావున తెలియపరచడమైనది.

ఇట్లు
M.P VENKATESWAR REDDY,
ADVOCATE,
NARASARAOPET.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT PIDUGURALLA
E.A NO:- 6/2020 IN DIS NO:- 227/2014.
Between:-
M/S Margadarsi Chit Fund (P)Ltd
Narasaraopet,Rep By It's Branch Manager
....Decree Holder
AND
Mr SK.Hussain & Others
...JDRS/Respondents
To,
JDR No.1) SK.Hussain S/o Jamal
R/o. D.No:- 12-249, Near Sai Baba Temple, Ravilla Hotel Side, Main Road, Piduguralla.

మీకు పై కోర్టు వారి ద్వారా నోటీసులు మరియు పోస్ట్ ద్వారా పంపినను మీరు బుద్ధిపూర్వకముగా నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై కోర్టు వారి ఆదేశాలు ప్రకారం పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసులు నిమిత్తం ది. 28-03-2024 వ తేదీన వాయిదా వేసి ఉన్నారు. సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 ని. లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీకు గల అభ్యంతరములు తెలియపరచుకోగలరు.లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలంగా మీకు తెలియజేయడమైనది.
వాయిదా తేదీ. 28-03-2024

ఇట్లు.
Raghubabu,
Advocate for DHR,
Poduguralla.

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు: మార్కాపురం
ఎం.వి.ఓ.పి. 39/2016
పసుపులేటి సావిత్రి మరియు ఇద్దరు ఇతరులు ... పిటీషనర్లు
వర్సెస్
మొఘల్ మస్తాన్‌బేగ్ మరియు ఇతరులు .... రెస్పాండెంట్లు
టు,
ఆర్1
మొఘల్ మస్తాన్‌బేగ్, తండ్రి: గఫార్ బేగ్
నివాసం: డోర్ నెం: 24-2-102, ఆర్.అగ్రహారం, గుంటూరు టౌన్, గుంటూరు జిల్లా.

పైన తెలిపిన ఎం.వి.ఓ.పి. 39/2016 నందు 1వ ప్రతివాది అయినటువంటి మొఘల్ మస్తాన్‌బేగ్ పై కోర్టు నందు పిటీషన్ దాఖలు చేసి పలుమార్లు బత్తా కట్టియున్నారు. అయిననూ 1వ ప్రతివాది కోర్టుకు హాజరుపడి యుండలేదు. దరిమిలా పై కేసును 27-03-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆ తేదీన ఉదయం శ్రీయుత కోర్టు వారి ఎదుట ఉదయం 10:30 గంటలకు నీవు గానీ నీ తరపు అడ్వకేట్ గారి ద్వారా గానీ హాజరై ఏదైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలసినది. లేనియెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
కె.నరేంద్రనాథ్
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 7981413095.

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు: మార్కాపురం
ఎం.వి.ఓ.పి. 40/2016
చెన్ను వెంకటేశ్వర్లు .... పిటీషనర్
వర్సెస్
మొఘల్ మస్తాన్‌బేగ్ మరియు ఇతరులు ...... రెస్పాండెంట్స్
టు,
ఆర్1
మొఘల్ మస్తాన్‌బేగ్, తండ్రి: గఫార్‌బేగ్
నివాసం: డోర్ నెం: 24-2-102, ఆర్.అగ్రహారం, గుంటూరు టౌన్, గుంటూరు జిల్లా.

పైన తెలిపిన ఎం.వి.ఓ.పి. 40/2016 నందు 1వ ప్రతివాది అయినటువంటి మొఘల్ మస్తాన్‌బేగ్ పై కోర్టు నందు పిటీషన్ దాఖలు చేసి పలుమార్లు బత్తా కట్టియున్నారు. అయిననూ 1వ ప్రతివాది కోర్టుకి హాజరు పడియుండుట లేదు. దరిమిలా పై కేసును 27-03-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆ తేదీన ఉదయం శ్రీయుత కోర్టు వారి ఎదుట 10:30 గంటలకు నీవుగానీ, నీ తరపు అడ్వకేట్ గారి ద్వారా గానీ హాజరై ఏదైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలసినది. లేనియెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
కె.నరేంద్రనాథ్
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 7981413095.

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE AT CHILAKALURIPET
E.A NO:- 176/23 IN E.P NO:- 6/2022 IN DIS NO:- 37/2015.
Between:-
M/S Margadarsi Chit Fund (P)Ltd
Narasaraopet,Rep By It's Branch Manager
....Decree Holder
AND
Mr T.Venkatrao & Others.
...JDRS/Respondents
To,
JDR No.6)
T.Lahari D/o T.Venkatarao(Died)
R/o. D.No:- 5-281, M.V Narayanapuram, Near Park, Chilakaluripet.
JDR No.7)
T.Mohan Teja S/o T.Venkatarao(Died)
R/o. D.No:- 5-281, M.V Narayanapuram, Near Park, Chilakaluripet.

మీకు పై కోర్టు వారి ద్వారా నోటీసులు మరియు పోస్ట్ ద్వారా పంపినను మీరు బుద్ధిపూర్వకముగా నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పై కోర్టు వారి ఆదేశాలు ప్రకారం పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసులు నిమిత్తం ది. 22-03-2024 వ తేదీన వాయిదా వేసి ఉన్నారు. సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 ని. లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీకు గల అభ్యంతరములు తెలియపరచుకోగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలంగా మీకు తెలియజేయడమైనది.
వాయిదా తేదీ. 22-03-2024

ఇట్లు.
D.Chitti Babu,
Advocate for DHR,
Chilakaluripet.

జనరల్ నోటీసు
మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
G.W.O.P 5/2024
సాదు ఆరాధ్య, సాధు భవానీలు మైనర్లు అయినందున గార్డియన్ గా నాయనమ్మ సాదు రత్తాయమ్మ ..... పిటిషనర్
వర్సెస్
అసిస్టెంట్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్,(అకౌంట్స్)
ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ రీజనల్ ఆఫీసు
మూడో లైన్ కృష్ణ నగర్,గుంటూరు
పిన్ - 522006,-AP ...రెస్పాండెంట్

లేటు సాదు జనార్ధనరావు గారు పి.డి.సి.సి బ్యాంకు ఒంగోలు ఏటీఎం వాహనం డ్రైవర్‌గా పనిచేయుచు మరణించినందున వారి తాలూకు ప్రావిడెంట్ ఫండ్ మొత్తమును మైనర్లు అయిన సాదు ఆరాధ్య, సాదు భవానీలు, పొందుట కొరకు తల్లి అయిన సాదు ప్రియాంక కూడా మరణించినందున వారి గార్డియన్ గా వారి నాయనమ్మ అయినా సాదు రత్తాయమ్మ నియమించు లాగు పై నెంబర్ న పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు పై తెలిపిన సాదు రత్తయమ్మ గారు గార్డియన్ గా ఉండుట కొరకు ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు ఉన్నను మీరు తేది : 22-03-2024 నా ఉదయం 10:30కి పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసియున్నది లేనిచో మీ పరోక్షమునందు తీర్మానించబడునని ఇందు మూలము గా మీకు తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు
లింగాల కోటేశ్వరరావు
న్యాయవాది జిల్లా ఎదురు
ఒంగోలు

పెదపులివర్రు గ్రామపంచాయితీ

టెండరు నోటీసు

ఆర్‌ఓసి నెం. **తేది:**-13-03-2024

బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, పెదపులివర్రు గ్రామ పంచాయితీకి ఈ దిగువ షెడ్యూల్‌లో చూపబడిన సామాన్లు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు ఈ దిగువ సంతకము చేసిన వారిచే 20-03-2024 తేది బుధ వారము 11.00 గం.ల వరకు స్వీకరించబడి, అదేరోజు 11-30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. టెండరు దాఖలు చేయువారు టెండరు ధరావత్తు చెల్లించి, రశీదు పొంది టెండరుకు జతపరచవలయును. ఇతర వివరములకు ఆఫీసు పనిచేయు వేళలయందు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	సప్లయి చేయవలసిన సామాను వివరములు	ధరావత్తు
1.	2024-25 సంవత్సరమునకు ఎలక్ట్రికల్ సామానులు సప్లయి చేయుట	100-00
2.	2024-25 సంవత్సరమునకు మంచినీటి పంపుల విడి భాగములు సప్లయి చేయుట	100-00
3.	2024-25 సంవత్సరమునకు P.W.S. సామానులు సప్లయి చేయుట	100-00
4.	2024-25 సంవత్సరమునకు స్టేషనరీ సామానులు సప్లయి చేయుట	50-00
5.	2024-24 సంవత్సరమునకు గ్రామపంచాయితీ ఏరియాలో పార్కింగు బెంచీలు ఏర్పాటు చేయుట	50-00
6.	2024-25 సంవత్సరమునకు పబ్లిక్ హెల్త్ సామానులు సప్లయి చేయుట	100-00
7.	టెండరు పద్ధతిపై ది:01-04-2024 నుండి 31-03-2025 వరకు స్వీపర్లుగా పనిచేయుటకు 4 గురు	50-00
8.	టెండరు పద్ధతిపై ది:01-04-2024 నుండి 31-03-2025 వరకు పంపు ఆపరేటరు గా పనిచేయుట.	50-00
9.	టెండరు పద్ధతిపై ది:01-04-2024 నుండి 31-03-2025 వరకు ఎలక్ట్రిషియన్ గా పనిచేయుట.	50-00
10.	టెండరు పద్ధతిపై ది:01-04-2024 నుండి 31-03-2025 వరకు ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేయుట.	50-00

సం॥పి.శౌరి జోజి
పంచాయితీ కార్యదర్శి, పెదపులివర్రు



ఓటర్ల జాబితాపై అభ్యంతరాలుంటే చెప్పండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఓటర్ల జాబితాపై అభ్యంతరాలుంటే తెలపాలని రాజకీయ పార్టీలను సత్తెనపల్లి ఆర్డీఓ వి.మురళీకృష్ణ కోరారు. ఈ మేరకు తన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో గతంలో తుడిజాబితా నుండి ఇప్పటి వరకు మార్పులు, చేర్పులు, సవరణలు చేసిన ఓటర్ల వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. 85 ఏళ్లకుపైబడి వారు, పోలింగ్ కేంద్రాలకు రాలేని వికలాంగ ఓటర్లకు హోమ్ ఓటింగ్ ఎన్నికల కమిషన్ కల్పించిందని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి అవగాహన కల్పించారు. సమావేశంలో సత్తెనపల్లి తహశీల్దార్ ఉష, సత్తెనపల్లి మున్సిపల్ కమిషనర్ షమ్మీ, రాజుపాలెం తహశీల్దార్ హరిబాబు, ముప్పాళ్ల తహశీల్దార్ సింగారావు, టిడిపి నాయకులు ఎ.అమరేశ్వరరావు, ఎ.సాంబయ్య, బి.నాగేశ్వర రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్కె మూర్తి పాల్గొన్నారు.



గుంతలను పూడ్చాలని ధర్నా

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కొండమోడు-పేరేచర్ల రహదారిపై ఏర్పడిన భారీ గుంతలు పూడ్చి వాహనదారుల ప్రాణాలు కాపాడాలని తెలుగుయువత నాయకులు డిమాండ్ చేశారు. గుంతలు పూడ్చాలని కోరుతూ సత్తెనపల్లి ఆర్డీఓ కార్యాలయం ఎదుట బుధవారం ఆందోళన చేపట్టారు. మాచర్ల, పిడుగురాళ్ల నుండి గుంటూరు వరకు ప్రతినిత్యం వేలమంది ప్రయాణం చేస్తున్నారని, ఈ రహదారి పై భారీ గుంతల వల్ల ప్రమాదాలు జరిగి ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కనీసం మరమ్మతులైనా చేయాలని కోరారు. అనంతరం ఆర్డీఓ మురళీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. నాయకులు సిహెచ్.రాఘవ యాదవ్, వి.అజయ్ కుమార్, వలి, ఎం.రవిచంద్ర, కె.జోసెఫ్, ప్రకాష్, అలీ, రామచంద్ర పాల్గొన్నారు.

ఆశ్రమంలో వైద్యశిబిరం

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక రైలుపేటలో మెప్మా సహకారంతో హ్యాండ్స్ ఆఫ్ కంపాషాన్ సేవా సంస్థ నిర్వహిస్తున్న నిరాశ్రయుల వసతిగృహంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా 11వ వార్డ్ కౌన్సిలర్ షకీల హాజరయ్యారు. వేడి, చల్లని నీరందించే డిస్పెన్సరీని ప్రారంభించారు. ఆశ్రమంలోని నిరాశ్రయులకు ప్రభుత్వ వైద్యులు కౌశిక్ , హెచ్ఐవి డిపార్ట్మెంట్ కౌన్సెలర్ సురేష్, లాబ్ టెక్నిషియన్ రోజా బృందం పరీక్షలు నిర్వహించింది. మెప్మా టౌన్ కో-ఆర్డినేటర్ ఖాజావలి, మెప్మా కమ్యూనిటి ఆర్గనైజర్స్ శ్యామల, స్రవంతి, విజయరాణి, హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్, ఆశ్రమ మేనేజర్ విద్యారావ్, సంరక్షకులు ఆశా, కొండలు, పాండు రంగారావు పాల్గొన్నారు.



అరకొర బిల్లులు.. సరిగా రానీ గౌరవ వేతనాలు..

- మెనూ మార్చినా పాత బిల్లులతో మమ
- నాలుగు నెలలుగా అందని వేతనాలు
- అవస్థ పడుతున్న గోరుముద్ద నిర్వాహకులు



ప్రజాశక్తి -గురజాల

పెరిగిన నిత్యావసరాల ధరలతో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టడం ఆర్థిక భారమైంది. అయినా అప్పులు చేసిన పథకాన్ని నిర్వహిస్తున్న తమకు మాత్రం బిల్లులు రావడం లేదని మధ్యాహ్న భోజన నిర్వాహకులు వాపోతున్నారు. నెలకు రూ.10 వేల గౌరవవేతనం ఇస్తామని గత ఎన్నికలప్పుడు హామీనిచ్చిన జగన్మోహన్‌రెడ్డి ఇప్పుడు ఇస్తున్న నెలకు రూ.3 వేలనూ సరిగా ఇవ్వడం లేదని అసహనానికి గురవుతున్నారు.

పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకానికి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 'జగనన్న గోరు ముద్ద'గా పేరు మార్చారు. విద్యార్థులంతా బడిలోనే భోజనం చేసేలా నాణ్యమైన ఆహార పదార్థాలు అందిస్తామని ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే మెనూను మార్చారు. బిరియాని, పులిహోర, కిచిడి తదితర ఆహార పదార్థాలను మెనూలో చేర్చారు. పథకం అమలను ఉపాధ్యాయులు పర్యవేక్షించడంతోపాటు విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాల రుచి ఎలా ఉందో సంబంధిత యాప్‌లో ఏరోజుకారోజు నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇదంతా బాగానే ఉన్నా పథకం నిర్వాహకులను, వారి ఇబ్బందులను మాత్రం ప్రభుత్వం విస్మరించిందనే విమర్శలు వస్తున్నాయి.

గురజాల నియోజకవర్గ పరిధిలో 183 పాఠశాలల్లో ఒకటి నుంచి 10వ తరగతి వరకు సుమారుగా 14 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. గోరు ముద్ద పథకం కింద ప్రాథమిక పాఠశాల విద్యార్థి అయితే ఒక్కొక్కరికి రూ.5.58, ఉన్నత పాఠశాల విద్యార్థులైతే రూ.8.57 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుంది. అయితే ఈ బిల్లులకు తమకేమాత్రమూ చాలడం లేదని నిర్వాహకులు చెబుతున్నారు. గతంలో కిలో వంటనూనె రూ,70 ఉంటే ఇప్పుడు 190 అయ్యిందని, గ్యాస్ రూ.650 నుండి రూ.1100కు పెరిగిందని, ఇతర సరుకులు, కూరగాయల ధరలూ విపరీతంగా పెరిగి తాము ఆర్థికంగా ఎక్కువ భారాన్ని మోస్తున్నామని నిర్వాహకులు వాపోతున్నారు. మెనూలో మార్పులు చేసిన ప్రభుత్వం ధర ప్రకారం బిల్లులు పెంచాలనే విషయాన్ని మాత్రం విస్మరించింది. ఒక్కో విద్యార్థికి సుమారు రూ.12 చొప్పున బిల్లులు పెంచాలని, గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

మరోవైపు బియ్యం నాణ్యమైనవి సరఫరా చేయకపోవడం, కోడిగుడ్లు సరిగ్గా ఉడకపోవడం వంటి కారణాలతో మధ్యాహ్న భోజనాన్ని తినే విద్యార్థులు క్రమంగా తగ్గుతున్నారు. గురజాలలోని హిందూ ప్రాథమిక పాఠశాలలో గతంలో 120 విద్యార్థులు భోజనం చేసేవారు.. ఇప్పుడు ఆ సంఖ్య క్రమంగా తగ్గుతోంది. నాణ్యమైన బియ్యం, గుడ్లుతోపాటు మెనూ ఛార్జీలు పెంచితే మరింత రుచికరంగా ఆహారం తయారీకి వీలుంటుందని నిర్వాహకులు చెబుతున్నారు. దీనికితోడు వీరికి నాలుగు నెలలుగా గౌరవ వేతనాలు రాలేదు. ఒకవైపు అధిక ధరల భారం, మరోవైపు అత్తెసరు వేతనాలు సమయానికి రాకపోవడంతో అప్పుల పాలవుతున్నారు.

ఉమ్మడి సభ ఏర్పాట్లకు శంకుస్థాపన



ప్రకాశక్తి - చిలకలూరిపేట



మండల పరిధిలోని బొప్పూడిలో 17న నిర్వహించే టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి సభ ఏర్పాట్లకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు అచ్చన్నయాయుడు, జనసేన, బిజెపి నాయకులు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ 125 ఎకరాల్లో నిర్వహించే భారీ బహిరంగ సభకు ప్రధాని నరేంద్ర మోడీ, టిడిపి, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ హాజరవుతారని చెప్పారు. సభకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల నుండి 15 లక్షల మంది వస్తారని అంచనా వేస్తున్నామని, దేశంలోనే అతిపెద్ద సభ కాబోతోందని చెప్పారు. దుర్మార్గపు వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపటానికి, పజలను కష్టాల నుంచి బయటకు తీసుకురావడానికి ఈ బహిరంగ సభ దిక్సూచిలా ఉంటుందన్నారు. సభ సజావుగా జరిగేందుకు మూడు పార్టీల ప్రముఖులను మూడు భాగాలుగా విభజించినట్లు తెలిపారు. సభ ప్రాంగణ కమిటీలో 15 మంది సభ్యులుగా ఉంటారని, వీరిలో జనసేన తరపున ఐదుగురు, బిజెపి తరపున ఒకరు, టిడిపి తరపున 9 మంది ఉంటారన్నారు. ఆహారం, నీరు కమిటీలో 10 మంది సభ్యులకు గాను వీరిలో జనసేన నుండి ముగ్గురు, టిడిపి నుండి ఏడుగురు ఉంటారన్నారు. పబ్లిక్ కో-ఆర్డినేషన్ కమిటీలో జనసేన నుండి ఇద్దరు, టిడిపి నుండి 8 మంది ఉంటారని వివరించారు. తాను ఆహారం-నీరు కమిటీలో సభ్యునిగా, జనసేన చిలకలూరిపేట నాయకులు పి.బాలాజీ సభా ప్రాంగణ కమిటీ సభ్యులుగా ఉన్నామన్నారు.

ఇదిలా ఉండగా వైసిపిలో కీలకంగా పని చేసిన సుమన్ గౌడ్ బుధవారం పత్తిపాటి పుల్లారావు సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు. టిడిపి-జనసేన గెలుపు కోసం క్షేత్రస్థాయిలో ప్రణాళికలను సుమన్‌గౌడ్ వేస్తారని మంత్రి చెప్పారు. రానున్న ఎన్నికల్లో పుల్లారావు భారీ మెజార్టీతో గెలుస్తారని సుమన్‌గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

నిబంధనలు మీరి విగ్రహాలు!



ప్రజాశక్తి - వినకొండ :

పట్టణంలో నిబంధనలు అతిక్రమిస్తూ జాతీయ రహదారిపై విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. అధికార పార్టీ అండదండలతో రాత్రికి రాత్రి హైవే రోడ్డుపై గుంతలు తీయటం, సిమెంటు దిమ్మెలు వేయటం, తెల్లవారేసరికి విగ్రహాలు పెట్టడం పట్టణంలో చర్చనీయాంశమైంది. వినుకొండ పట్టణంలోని నరసరావుపేట రోడ్డు, ఎన్ఎస్పీ కాలనీ ఎదురు కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిపై మాజీ సీఎం కొనిజేటి రోశయ్య విగ్రహాన్ని అనుమతులు లేకుండా ఏర్పాటుచేసి అధికార పార్టీ నేతలతో ప్రారంభోత్సవానికి ముస్తాబు చేస్తున్నారు. గత నెలలో మార్కాపురం రోడ్డు చెక్‌పోస్ట్ వద్ద ఇదే తరహాలో వైయస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి మాజీ మంత్రి అనిల్ యాదవ్ చేత ప్రారంభించారు. కారంపూడి రోడ్డు పక్కన కాల్వకట్టపై ఉన్న ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహాలను అక్రమంగా ఏర్పాటు చేశారని నాలుగేళ్ల క్రితం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో తొలగించారు. అయితే ఇప్పుడు నిబంధనలు మీరి ఏర్పాటు చేయడంపై విమర్శలు వస్తున్నాయి. రానున్న ఎన్నికల్లో ఓట్ల కోసం వివిధ సామాజిక తరగతులను ఆకట్టుకునేందుకు హైకోర్టు ఉత్తర్వులనూ అధికార పార్టీ ధిక్కరిస్తోందనే ఆరోపణలు వస్తున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం గమనార్హం.

కవయిత్రి మొల్లమాంబకు ఘన నివాళి



సత్తెనపల్లిలో విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా విలేకర్లు

తొలి మహిళా కవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా పల్నాడు జిల్లాలోని పలుచోట్ల నివాళులర్పించారు. సత్తెనపల్లిలో బీసీ సంఘాలు ఏర్పాటు చేసిన విగ్రహాన్ని నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆవిష్కరించి మాట్లాడారు. తెలుగు సాహితి ప్రపంచంలో తొలి తెలుగు మహిళా కవిగా సాహితి ప్రియుల హృదయాల్లో మొల్ల చెరగని ముద్ర వేసుకున్నారు అన్నారు. రామాయణాన్ని ఆమే లిఖించి అధ్యాత్మిక లోకంలో తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. స్థానిక యార్డు చైర్మన్ పెండెం బాబురావు, బీసీ సంఘాల నాయకులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడి తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యములో మొల్లమాంబ జయంతి నిర్వహించారు. చిత్రపటానికి కలెక్టర్ ఎల్.శివశంకర్ పూలమాలలేసి మాట్లాడారు. మొల్లమాంబ రామాయణాన్ని సరళమైన తెలుగులో తక్కువ సమయంలో రచించడం గొప్ప విషయమన్నారు. ఆనాటి ఆర్థిక, సామాజిక స్థితిగతులను ప్రతిబింబేలా కవిత్వం ఉండేదన్నారు. శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య, జిల్లా వెనుకబడిన తరగతులు అధికారి వెంకటేశ్వర్లు, దొంతు రంగయ్య పాల్గొన్నారు. వినుకొండ పట్టణంలోని శాలివాహన నగర్‌లో గల కుమ్మర కళ్యాణ మండపంలో శాలివానసంఘం అధ్యక్షులు జి.గోవింద రాజులు ఆధ్వర్యంలో మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. పి.రమేష్, బి.రోశయ్య, ఎం.ఆదినారాయణ, రామయ్య పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో నివాళులు



ప్రారంభ కార్యక్రమలో ఎమ్మెల్యే తదితరులు

జీజీహెచ్‌లో సత్వర చికిత్సా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-తెనాలి : స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాల్లో నూతనంగా అందుబాటులోకి తెచ్చిన జిల్లా సత్వర చికిత్సా కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రారంభించారు. నేషనల్ హెల్త్ మిషన్ సహకారంతో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సత్వర చికిత్సా కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు వైద్య సేవలు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇలాంటి ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైధ్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి, ఆసుపత్రి వైద్య సిబ్బంది, పలువురు ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఖరీఫ్‌లో అతివృష్టి - రబీలో అనావృష్టి

ప్రజాశక్తి - దుగ్గిరాల

మిచౌంగ్ తుపాను ఖరీఫ్‌రైతు, కౌలు రైతులను తీవ్ర నష్టాలపాలు చేసింది. ఆరుగాలం కష్టపడిన పంట కోత సమయంలో తుపాను ప్రభావంతో వరి సాగు నీటిపాలయ్యింది. రబీలో వేసుకున్న పెసర, మినుము సాగుకు నీరు లేక పంటలు ఎండుతున్నాయి. మండలంలోని పెనుమూలి, పెదకాకాని మండలంలోని నంబూరు గ్రామాల మధ్య హైలెవల్ ఛానల్ పరిధిలో దాదాపు 3 వేల ఎకరాల్లో పెసర2800, మినుము 200 ఎకరాలు సాగు చేస్తారు. వరి కోతలు కోసిన అనంత రం పెసర, మినుము విత్తుతారు. అయితే వర్షాలు రాక, కాల్వల్లో నీళ్లులేకపోవడంతో పంట దిగుబడి సగానికి సగం పడిపోయిందని రైతులు వాపోతున్నారు. గతంలో ఎకరాకు 8 నుండి 9 బస్తాలు వరకు దిగుబడి వచ్చే పెసర ప్రస్తుతం మూడు, నాలుగు బస్తాలకు తగ్గిందని, మినుము పరిస్థితి మరీ దారుణంగా ఉందనిరైతులు తెలుపుతున్నారు. దిగుబడి తగ్గడం గత ఆరు నెలల క్రితం రూ.బస్తా 12వేలు వరకు ఉన్నదని ప్రస్తుతం మినుము 8 వేలు లోపు ఉందని, పెసర 7500 లోపు ఉందని రైతులు తెలుపుతున్నారు. అపరాల కు మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరు తున్నారు.





పెనుమూలి పరిసర ప్రాంతాల్లో నూర్పిడిచేస్తున్న పెసర

సమస్యను పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం

కొనసాగుతున్న పసుపు రైతుల దీక్షలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

శుభం మహేశ్వరి కోల్డ్‌స్టోరేజ్ అగ్ని ప్రమాద బాధిత పసుపు రైతుల నిరాహార దీక్షలు బుధవారం నాటికి 13 రోజుకు చేరాయి. మంగళవారం కోల్డ్ స్టోరేజ్ యజమానితో జరిపిన చర్చలు విఫలం కావడంతో తిరిగి దీక్షలు ప్రారంభించారు. గురువారం సాయంత్రం చర్చలు జరపడానికి ఉభయ పక్షాలు అంగీకరించారు. గురువారం సాయంత్రం జరిగే చర్చల అనంతరం తదుపరి కార్యాచరణ ఉంటుందని బాధితుల కమిటీ కన్వీనర్ వేములపల్లి వెంకటరామయ్య తెలిపారు. రైతు సంఘం మండల అధ్యక్షుడు భీమవరపు అమ్మి రెడ్డి దీక్షను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు జెట్టి బాలరాజు, సిహెచ్ పోతురాజు, ఏ శ్రీనివాసరావు, నాదెండ్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు.



దీక్షలు ప్రారంభిస్తున్న కౌలు రైతు సంఘం మండల అధ్యక్షులు బి అమ్మిరెడ్డి

తెనాలి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో మరోసారి వినతి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని పసుపు సంఘం రైతులు వేములపల్లి వెంకట్రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్కెట్ ధర ప్రకారం రేటు చెల్లించాలని, కోల్డ్ స్టోరేజి యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం పసుపు రైతుల సంఘం నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారికి బుధవారం వినతి పత్రం అందించారు. అనంతరం నాయకులు వేములపల్లి వెంకటరామయ్య, ములకా శివసాంబిరెడ్డి, నాదెండ్ల చంద్రశేఖర్ విలేఖరులతో మాట్లాడారు. కోల్డ్ స్టోరేజి అద్దె, వడ్డీలు వసూలు చేసిన యజమాని రూ 4 లక్షల ఇన్సూరెన్స్‌తో పాటు మరో రూ 4 లక్షలు అదనపు బీమ చెల్లించి ఉంటే రైతులకు నష్టపరిహారం కింద రూ 150 కోట్లు బీమా వర్తించేదన్నారు. కేవలం రూ 40 లక్షల కోసం ఆశపడి, నిర్లక్ష్యంగా వ్యవహరించి రూ. 115 కోట్లు విలువైన పసుపును రైతులకు నష్టపరిచారని తెలిపారు. ఘటన జరిగి 55 రోజులు గడిచినా నేటికీ కమిటి నివేదిక రాకపోవడం శోచనీయమన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి పసుపు రైతులకు న్యాయం చేయాలని అధికారులను కోరారు.



అర్జీ అందజేస్తున్న నాయకులు



మాట్లాడుతున్న లక్ష్మణరావు, శ్రీనివాస్ నాయుడు, నాగేశ్వరరావు

జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి :గుంటూరు పార్లమెంట్ పరిధిలో కాపులకు సీట్లను కేటాయించకపోతే టిడిపి, జనసేన, బిజెపికి తగిన రీతిలో బుద్ధి చెబుతామని కాపు జెఎసి నాయకులు హెచ్చరిం చారు. బుధవారం అరండల్‌పేటలోని ఒక హోటల్‌లో కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు సంకటి లక్ష్మణరావు మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన కాపులకు సీట్లు కేటాయించాలన్నారు. గుంటూరు లోకసభ పరిధిలో కాపు లకు టిడిపి ఇంత వరకు ఒక్కసీటు కూడా కేటాయించ లేదన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కేవలం కాపులను ఎన్నికల్లో ఓటు బ్యాంకు గా మాత్రమే ఉపయోగించు కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర కాపు జెఎసి చైర్మన్ ఎ.శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో ఎదో ఒకటి కాపులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాపు నాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రగోపు నాగేశ్వరరావు మాట్లాడుతూ సంకీర్ణ కూటమి కాపులను కావాలనే పక్కన పెడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కాపు రాజకీయ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు బొక్కిసం శివరామ్ , నాయకులు వెలిగంటి కోటేశ్వరావు, దళవాయి సుబ్రహ్మణ్యం , పగడాల సీతారామయ్య, రాగం సదాశివరావు ,ఏనుగుల రమణ,సొరోతు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సచివాలయ వ్యవస్థతో ప్రజలకు మేలు

రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజిని

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి :గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. బుధవారం చంద్రమౌళి నగర్‌లోని తన కార్యాలయంలో సచివాలయాల కన్వీనర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ తమ పనుల కోసం ప్రజలు గతంలో మండల, జిల్లా కార్యాలయాల చుట్టూ తిరగేవారని, కానీ ఇప్పుడు వారి ఇంటి ముగింట సచివాలయం ద్వారా అన్ని సంక్షేమ పథకాలకు, కుల ధృవీకరణ పత్రాలు అందుతున్నాయన్నారు. ప్రజలను మభ్యపెట్టడం కాకుండా పరిపాలనను ప్రజల ముగింటకు తీసుకువచ్చిన ప్రభుత్వాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చి పోరన్నారు. దీని వల్ల ప్రజలకు ఎంతోఆర్థిక భారం, సమయం తగ్గాయన్నారు. చిత్తశుద్ధితో, అంకితభావంతో పనిచేసే నాయకులకు ఎప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఇతర రాష్ట్రాలన్నింటికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. డిసిసిబి చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, డిప్యూటీ మేయర్ బాలవజ్రబాబు మాట్లాడారు.



వికలాంగులను ఆదుకుంటాం : పెమ్మసాని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వికలాంగులకు తగిన రీతిలో సాయం అందిస్తానని, ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలను అందించేందుకు కృషి చేస్తానని టిడిపి గుంటూరు లోక్‌సభ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. టిడిపి జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన వికలాంగుల ఆత్మీయ సమావేశానికి పెమ్మసాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెమ్మసాని మాట్లాడుతూ కొంత మందికి మస్క్యులర్ డిస్ట్రర్బ్ వ్యాధి వల్ల మెదడు పాడై, ఊపిరితిత్తులపై ప్రభావం పడి చనిపోయే ప్రమాదం ఉందని, ఈ వ్యాధికి మందు లేకపోయినా శారీరక దృఢత్వం, ఊపిరితిత్తులకు రక్షణ కల్పిస్తే ఆరోగ్యం మెరుగుపడే అవకాశం ఉందన్నారు. అయితే పలు సేవా సంస్థలను అనుసంధానం చేసుకుని మందులను తక్కువ ధరకు లేదా ఉచితంగా ఇప్పించగలిగేలా చూస్తానన్నారు. ప్రతి ఒక్కరిలోనూ తెలియని ప్రతిభ ఉంటుందని, అది తెలుసుకుని వారికి తగిన చేయూత అందిస్తే లక్ష్యం సాధించడం తేలిక అన్నారు. వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఇల్లు లేని విభిన్న ప్రతిభావంతులకు నివాసాలు కల్పించాలని అడిగారు. కార్యక్రమంలో వెలుగు శివప్రసాద్, జోషిబాబు పాల్గొన్నారు.

గీతాంజలి మృతిపై న్యాయ విచారణ జరిపించాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుంటూరు

తెనాలి పట్టణానికి చెందిన జి.గీతాంజలి మృతిపై న్యాయ విచారణ జరిపి, నిందితులను కఠినంగా శిక్షించాలని, వారి కుటుంబానికి రూ.50లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. బి.సి సామాజిక తరగతికి చెందిన గీతాంజలి ఈనెల 4న జగనన్న కాలనీలోని ఇంటి పట్టా తీసుకొని, మీడియా ముందు తన అభిప్రాయాన్ని తెలిపినట్లు, ప్రస్తుత ప్రభుత్వానికి అనుకూలమైన వాఖ్యలు చేసినట్లు తెలిసిందని, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కొందరూ సోషల్‌మీడియాలో ఆమె కామెంట్స్‌ను అవమాన పరుస్తూ అసభ్య కామెంట్స్ పెట్టడంతో కలత చెందిన గీతాంజలి ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం ఉందన్నారు. ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ స్పందించి వెంటనే నిందితులను గుర్తించి అరెస్టు చేసి న్యాయ విచారణ జరిపించాలని కోరారు. గీతాంజలి మృతిని రాజకీయ ప్రయోజనం కోసం వాడుకోవద్దని, నిజాలు నిగ్గు తేల్చాలని, నిందుతులను శిక్షించాలని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.



గీతాంజలి కుటుంబానికి సిపిఎం పరామర్శ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఇటీవల ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందిన గీతాంజలి కుటుంబ సభ్యులను సిపిఎం నాయకులు బుధవారం పరామర్శించారు. సోషల్ మీడియాలో తనపై వస్తున్న అసభ్యకరమైన ట్రోలింగ్స్, కామెంట్స్‌ను తట్టుకోలేక గీతాంజలి ఆత్మహత్యకు పాల్పడటం చాలా బాధాకరమని పార్టీ నాయకులు ములకా శివసాంబిరెడ్డి అన్నారు. పార్టీ తరపున గీతాంజలి కుటుంబసభ్యులకు తమ సానుభూతి తెలియజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గీతాంజలి కుటుంబానికి జగన్మోహన్ రెడ్డి ఆర్థిక సహాయం ప్రకటించడం హర్షణీయమన్నారు. ఆమె కుమార్తెలు రిషిత, ఋషిక, భవిష్యత్తు ప్రశ్నార్థకం కాకుండా ప్రభుత్వం అన్నివిధాల ఆదుకోవాలని కోరారు. గీతాంజలి ఆత్మహత్యకు కారకులైన దోషులను వెంటనే శిక్షించి సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను, అరాచకాలను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. షేక్ హుస్సేన్ వలి, కె రవికుమార్ కుటుంబ సభ్యులను ఓదార్చారు.

సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులతో చర్చలు

ప్రజాశక్తి-తాడేపల్లి

సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులను బుధ వారం మంగళ గిరి అసిస్టెంట్ లేబర్ అధికారి తన కార్యాలయంలో చర్చలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్మికులు ఫ్యాక్టరీ అక్రమ లాకౌట్, నష్టపరిహారం గురించి వివరించారు. హైకోర్టు ఆర్డర్ ప్రకారం కెసిసి భూములను వెంటనే వేలం వేసి కార్మికులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. హైకోర్టు 2015లోనే ఆర్డర్ ఇచ్చినా ఇప్పటివరకు అమలు కాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. దీని వెనుక బడా రాజకీయ వేత్తలు, పెట్టుబడిదారులు ఉన్నారని ఆరోపించారు. అట్లాగే యాజమాన్యం తమకు చెల్లించాల్సిన బకాయిలపై మరో కేసు కూడా హైకోర్టులో ఉన్న సంగతిని గుర్తుచేశారు. ఇంతవరకు యజమానులు ఎవరూ కూడా కోర్టుకు హాజరుకాలేదని వివరించారు. 150 మంది కార్మికులు చనిపోయినా యాజమాన్యం స్పందించలేదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కలుగజేసుకుని కార్మికులను చర్చల ద్వారా న్యాయం చేయాలని కోరారు. ఈ అంశాలకు సంబంధించిన వినతి పత్రాన్ని అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక ప్రతినిధులు కూరపాటి స్టీవెన్, ఆదినారాయణ, ఎ.కోటేశ్వరరావు, వై.యొహోషవా ఉన్నారు.



కార్మికులతో మాట్లాడుతున్న అధికారి



ఎంపిను కలిసిన పలు సంఘాల నేతలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఎపి గిరిజన సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలను పలు సంఘాల నేతలు కలిశారు. స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్‌లో బుధవారం ఆయనను మర్యాద పూర్వకగా కలిసినట్లు రాష్ట్ర గిరిజన ఐక్య వేదిక రాష్ట్ర అ ధ్యక్షులు బి.శ్రీను నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా నియోజక వర్గాలలో కమ్యూటికి హాలుకు సంబం ధించిన స్థలాలు ఉంటే వాటి నిర్మా ణం కోసం కృషి చేస్తానని ఎంపి చెప్పినట్లు తెలిపారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల అబివృద్ధికి కృషి చేస్తానని ఎంపి చెప్పారని పేర్కొన్నారు. ఎస్టీ,ఎస్సి, బి.సీలకు సంబంధించిన సమస్యల పై చర్చ జరిగిందని,నూతన ప్రభుత్వం లో వారి సమస్యలు పరి ష్కరించేలా కృషి చేస్తానని ఎంపి పేర్కొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాలపర్తి శ్రీనివాసరావు, కోశాధికారి బి. రాంబాబు నాయక్, విద్యార్థి కన్వీనర్ కె.వాగ్యా నాయక్,ఆర్ శ్రవణ్ నాయ క్, దళిత ఐక్యవేదిక నాయకులు ఎన్. యేసు రాజు,చుండూరి ఆనంద్ బాబు, చిలకలూరిపేట తెలుగు జర్న లిస్ట్ ల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



యుటిఎఫ్ పాకెట్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - క్రోసూరు

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రోసూరు మండల యుటిఎఫ్ అధ్యక్షులు జి.లూక అధ్యక్షతన యుటిఎఫ్ క్రోసూరు మండల పాకెట్ డైరీని బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ బి. నర్సింహారెడ్డి, క్రోసూరు మండల యుటిఎఫ్ ఉపాధ్యక్షులు ఎం.మోహన్‌బాబు, సీని యర్ నాయకులు కె..లక్ష్మణరావు, కె.కోటేశ్వరరావు, డి.బాబు రావు, ఉపాధ్యాయులు బి.తులసి సౌజన్య, పద్మావతి, వెంకట కృష్ణ , ఇసాక్, శ్రీధర్, సుఖవేణి, సామ్రా జ్యం, హరిబాబు, లక్ష్మి కుమారి పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యవంతమైన జీవితం

ప్రజాశక్తి - క్రోసూరు



మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండ లం లోని పెరికపాడు తండా అంగన్వాడీ సెంట ర్‌లో బుధవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్, ఐసిడిఎస్ సూపం ర్వైజర్ బి.రత్నకుమారి మాట్లాడుతూ పోషకాహారం తీసుకుని మహిళలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లులకు వంటల పోటీలు నిర్వ హించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు రాగి, జొన్న, సజ్జ పిండులతో దోశలు, బూరెలు, రొట్టెలు మొద లైన తినుబండారాల తయారీ గురించి వివరించారు. ప్రద ర్శన నిర్వహించారు రోజువారి ఆహారంలో చిరుధాన్యాలను చేర్చడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి పిల్లల తల్లులకు, బాలిం తలకు, గర్భి ణులకు, అంగన్వాడీ కార్యకర్తలు ఎస్. మాధవి బాయి, ఎస్. నిర్మల, వై.అనుసూర్య, ఎస్.అంజలి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ షేక్ అమీర్ పాల్గొన్నారు.

పక్కదారిపడుతున్న రేషన్ బియ్యం

- నెలలో నాలుగు రోజులు మాత్రమే పంపిణీ
- స్టాక్ లేదంటున్న ఎమ్‌డియు వాహనదారులు
- కొరవడిన అధికారుల నియంత్రణ
- కార్డుదారుల విమర్శ



ప్రజాశక్తి - నకరికల్లు

ప్రభుత్వం ప్రతి పేదవాడు కడుపు నిండా తినడానికి ప్రతి నెలా రేషన్ బియ్యం సబ్సిడీపై పంపిణీ చేసున్న విష యం తెలిసిందే. అయితే, ఎమ్‌డియు ఆపరేటర్లు, రేషన్ డీలర్లు కుమ్మక్కై తమ ఇష్టానుసారం వ్యవహరిస్తూ పేదలకు అం దాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. నకరికల్లు మండలంలో సుమారు 41 రేషన్ షాపులు ఉండగా 27టన్నుల రేషన్ బియ్యం , 16 టన్నుల 650 కిలోల పంచదార, 17 టన్నుల 230 కిలోల కంది పప్పు సబ్సిడీపై అందజేస్తుంది. వాటిని 13 ఎమ్‌డియు వాహనాల ద్వారా మండలంలోని కార్డుదారుల ఇంటింటికి వెళ్లి అందజేయాలి. కానీ, ఎమ్‌డియు వాహన దారులు చేయట్లేదు. గ్రామాల్లోని ముఖ్య కూడలిలో వాహనాలను ఆపి రేషన్ పంపిణీ చేస్తుంటారు. ప్రతి నెలా మొదటి తేదీ నుండి పదిహేను రోజుల పాటు పం పిణీ చేయాల్సిన బియ్యాన్ని నాలుగు రోజులు మాత్రమే పంపిణీ చేసి తమ వద్ద స్టాక్ లేదని చెబుతున్నారు. రేషన్ బియ్యా న్ని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. రేషన్ షాపులపై, సివిల్ సప్లై, రెవిన్యూ అధికారుల నియంత్రణ లేదు. కొంత మంది రెవెన్యూ అధికారులు చేతివాటం ప్రదర్శించడం, చూసీచూడనట్టుగా వ్యవ హరిస్తూ రేషన్ మాఫియాకు సహకరిస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగానే విని పిస్తున్నాయి. అయినప్పటికీ రెవెన్యూ అధికారులు తీరు మారకపోవడం శోచనీయం. పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ దేచవరంలో ఇటీవల జరిగిన గ్రామోదయం కార్యక్రమంలో ప్రతి ఒక్క కార్డుదారునికి రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయినా కొన్ని గ్రామాల్లో రేషన్ సక్రమంగా అందక కార్డుదారుల అవస్థలు పడుతున్నారు. దీనిపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కార్డు దారులు కోరుతున్నారు. ఈ విషయమై నకరికల్లు తహశీల్దార్ లక్ష్మీనారాయణను వివరణ కోరగా ప్రతి కార్డుదారునికి రేషన్ బియ్యం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వం నిర్ణయించిన సమయంలో రేషన్ పంపిణీ చేయకపోతే వారిపై చట్టపరమైన చర్యలు తప్పదని హెచ్చరించారు.

రైతులకు పట్టాల పంపిణీ

ప్రజాశక్తి-వినుకొండ

స్థానిక వైసిపి కార్యాలయంలో బుధవారం బొల్లాపల్లి మండలంలోని అయ్యన్నపాలెం, మేకల దిన్నె, బోడిపాలెం తండాకు చెందిన 250 మంది రైతులకు 500 ఎకరాల అసైన్డ్ భూములకు సం బంధించిన పట్టాలను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బొల్లాపల్లి మండలం లో అసైన్డ్ భూములకు సం బంధించిన పట్టాలను పంపిణీ చేసి నిరుపేద రైతు లను ఆదుకోవటం తమ ప్రభుత్వం తోనే సాధ్యమని అన్నారు. ఎన్నోఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూమి పై ఎలాంటి హక్కు పత్రాలు లేకపోవడంతో ఇప్పటివరకూ అనేక ఇబ్బందులు పడ్డామని, ఇప్పుడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తమకు హక్కు పత్రాలను పంపిణీ చేయడం ఎంతో సంతోషకర మని లబ్ధిదారులు పేర్కొన్నారు.



పట్టా అందజేస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు

మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ప్రపంచానికి మార్గదర్శకుడు జాతిపిత మహాత్మా గాంధీ అని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా వద్ద బుధవారం గాంధీ కాంస్య విగ్రహం ఆవి ష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిడుగురాళ్ల లో రోడ్ల విస్త రణ అనంతరం ఎందరో మహా నీయుల విగ్రహాలు ఏర్పాటు చేశాం కానీ, గాంధీ విగ్రహం ఏర్పాటుకు ప్రయత్నించినా సమయాభావం వల్ల ఏర్పాటు చేయ లేకపోయామని అన్నారు. ఎన్నికల కోడ్ సమీపిస్తుం డడంతో హడావుడిగా ఈ విగ్రహం ఏర్పాటు చేశామని, ఎన్నికలు అయిపోయిన తర్వాత మంచి సందర్భం చూసి ఐదు వేల మందితో విగ్రహం వద్ద ఓ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ నెల15 నుండి బైపాస్‌పై వాహనాలు మళ్ళించబోతున్నామని తెలిపారు. కార్యక్రమంలో,మున్సిపల్ చైర్మన్ సుబ్బా రావు ఆర్టీఐ మాజీ కమిషనర్ రేపాల శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు పాల్గొన్నారు.



ఆర్ అండ్ బి బంగ్లా వద్ద గాంధీ విగ్రహాన్నిఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేశ్‌రెడ్డి

'చెప్పులరిగేలా తిప్పుతారా'

కుంకులగుంట విఆర్వోపై ఎంపిటిసి శ్రీనివాసరెడ్డి ఆగ్రహం

ప్రజాశక్తి-నకరికల్లు : పొలం రిజిస్ట్రేషన్ , సర్వే సర్టిఫికెట్, కాగితాలు ఉన్నప్పటికీ ఆన్ లైన్ లో పట్టాదారు పాసుపుస్తకాల నమోదు కోసం గత ఆరు నెలల నుంచి తిరుగుతున్న పని పూర్తి కావడంలేదని కుంకలగుంట సచి వాలయం-1 వీఆర్వో విష్ణువర్ధన్‌రెడ్డిపై గ్రామానికి చెందిన ఎంపిటిసి-1 శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ఆయన మాట్లాడుతూ10-78/ బిసి సర్వే నంబర్ లో ఎకరం 96 సెంట్లకు పట్టాదార్ పాస్ పుస్తకాల నమోదుకు అన్ని పత్రాలు ఉన్నప్పటికీ నమోదు చేయడం లేదని, చెప్పులు అరిగేలా తిప్పుతున్నారని అన్నారు. తహశీల్దార్ లక్ష్మీనారాయణ ఎదుట ఈ విష యమై వీఆర్వోను అడగడంతో తన పరిధిలోది కాదని సచి వాలయం-2 పరిధిలోదని చెప్పారని, ఇన్ని రోజులు తిప్పి ఈవిధంగా చెప్పడం ఏంటని ప్రశ్నించారు. వీఆర్వో ప్రతిపనికి ఒక రేటు నిర్ణయించి డబ్బులు ఇస్తేనే పనులు పూర్తి చేస్తున్నారని ఆరోపిస్తూ తహ శీల్దార్‌కు తెలిపారు. వెబ్ లాండ్ రికార్డులను పరిశీలించి పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని ఎంపిటిసికు తహశీల్దార్ హామీ ఇచ్చారు.

ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి: కవయిత్రి మల్లమాంబ 585వ జయంతి వేడుకలు సత్తెనపల్లి పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో సత్తెనపల్లి పట్టణంలోని రైల్వేగేట్ దగ్గర లోని మొల్లమాంబ విగ్రహానికి 585వ జయంతి సందర్భంగా పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కుమ్మరి దస్తగిరి, గుంటూరు గోవింద్, షేక్ చిన్న షరీఫ్, పత్తిపాటి హరికృష్ణ, క్యాలిబర్ జానీ, జి.వెంకటేష్, గొట్టిముక్కల భూపతిరావు తదితరులు పాల్గొన్నారు.



పేద విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

మాగులూరి ఫౌండేషన్ పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందచేశారు. సత్తెన పల్లి రంఘురాంనగర్‌లోని ప్రజావేదికలో బుధవారం జరిగిన కార్య క్రమంలో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీ నారా యణ పాల్గొని ఆరుగురు పేద విద్యా ర్థులకు ఒక్కొక్కరికి15 వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాగులూరి ఫౌండేషన్ సభ్యులు కిరణ్, టిడిపి నాయకులు ఎ.సాంబయ్య, ఎం.రామచంద్ర రావు, ఎన్.శౌరయ్య పాల్గొన్నారు.



టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

స్థానిక దేశవరపు క్యాంపు తండాలో టిడిపి నేతలు బాబు ష్యూరిటి-భవి ష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. టిడిపి నాయకులు ఇం టింటికీ వెళ్లి టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నెరవేర్చే హామిలన్నింటిని కర పత్రాల ద్వారా వివరించారు. కార్య క్రమంలో మాచర్ల మండల టిడిపి అధ్య క్షుడు ఎన్. వీరాస్వామియాదవ్, విజయ పురిసౌత్ టిడిపి అధ్యక్షుడు బి.వెంక టేశ్వర్లు చౌదరి, ఎ.కోటయ్య, వై.వెంక టేశ్వర్లు, ఎం.అప్పలరాజు పాల్గొన్నారు.



రిలే నిరాహారదీక్షలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ అక్రమ అరెస్టు కు నిరసనగా స్థానిక పండరీపురంలోని టిడిపి కార్యాలయంలో బుధవారం రిలే నిరాహార దీక్షలు చేశారు. శరత్‌కు మద్దతుగా బుధవారం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, కౌన్సి లర్లు నల్ల కండువాలతో నిరసన తెలి పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జె. సుజాత, కె.కుమారి, కె.కరుణ, ఆర్. హరిత, కె.లక్ష్మి తిరుమల, తెలుగు మహిళా నాయకులు పాల్గొన్నారు.



జై భీంరావు భారత్ పార్టీ ఎన్నికల గుర్తు కోటు

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జై భీంరావు భారత్ పార్టీకి కేంద్ర ఎన్నికల సం ఘం కోటు గుర్తును కేటాయించినట్లు ఆ పార్టీ స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నలగడ్డ విజయ్ కుమార్‌బుధవారం ఒక ప్రకట నలో తెలిపారు . 175 అసెంబ్లీస్థానాలకు , 25 ఎంపీ స్థానాలకు కామన్ గుర్తును కేటాయించినట్లు ఆయన తెలిపారు అంబే ద్కర్ ధరించిన కోటు గుర్తును భారత ఎన్నికలసంఘం కేటాయించడంపై సంతోషం వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
గురువారం 14 మార్చి 2024



పురస్కారం అందిస్తున్న అజిత, పెనుగొండ తదితరులు

వాస్తవికతను ఆవిష్కరించిన విజయరామరాజు

ప్రజాశక్తి-గుంటూరు :అట్టడుగు జీవితాన్ని కథల్లో సజీవంగా ఆవిష్కరించిన గొప్ప కథకుడు డాక్టర్ నక్కా విజయరామరాజు అని అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. డాక్టర్ పరుచూరి రాజారామ్ 84వ జయంతి సందర్భంగా రాజారామ్ సాహితీ పురస్కార సభ బుధవారం స్థానిక సీనియర్ సిటిజన్స్ సర్వీసు ఆర్గనైజేషన్ కార్యాలయంలో అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.శివప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత విజయరామరాజు రచించిన సుబ్బమ్మ మెస్ ఇతర కథల సంపుటిని పెనుగొండ ఆవిష్కరించారు. తొలి ప్రతిని సుబ్బమ్మ మెస్‌కు చెందిన సుబ్బమ్మకు అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాంతీయత, స్థానికత, వాస్తవికతల త్రివేణి సంగమం విజయరామరాజు కథలు అన్నారు. కథా సంపుటిని డాక్టర్ నూకతోటి రవికుమార్ పరిచయం చేశారు. పరుచూరి అజిత ప్రసంగిస్తూ 22 సంవత్సరాలుగా ఈ పురస్కారం ఇస్తున్నామని, కానీ వైద్యవృత్తిలో ఉన్న కథకునికి అవార్డు ఇవ్వటం ఇదే ప్రథమం అన్నారు. అనంతరం విజయరామరాజుకు సాహితీ పురస్కారం, రూ.10వేలు నగదు, జ్ఞాపికను అజిత, పెనుగొండ లక్ష్మీనారాయణ అందజేశారు. కార్యక్రమంలో అరసం రాష్ట్ర కార్యదర్శి కె.శరత్ పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఘనంగా మొల్ల జయంతి

ప్రజాశక్తి-గుంటూరు

తెలుగు కవయిత్రి (16 వ శతాబ్దపు) అతుకూరి మొల్లమాంబ (మొల్ల) జయంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్‌లో మొల్ల చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి, నగర కమిషనర్ కీర్తి చేకూరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ పెద్దిరోజా, టిడ్కో డైరక్టర్ కానూరి నాగేశ్వరి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు మధుసూధనరావు, ఉప రవాణా కమిషనర్ కరీం, బీసి సంఘాల నాయకులు ఉప్పుటూరి వెంకటేశ్వరరావు, సిహెచ్.వాసు తదితరులు పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న కలెక్టర్, తదితరులు

పెదనందిపాడు రూరల్ : శాలివాహన సంఘం ఆధ్వర్యంలో పెదనందిపాడు లో కవయిత్రి మొల్ల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సేవా శక్తి యూత్ అధ్యక్షులు కొమ్మినేనిగోపి, సిహెచ్ లోకేష్. జి బాషిద్ ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

తాడికొండలో కొవ్వొత్తుల ర్యాలీలో మేకతోటి సుచరిత

ప్రజాశక్తి - తాడికొండ : తెనాలిలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న గీతాంజలి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలో నియోజకవర్గ ఇన్చార్జి మేకతోటి సుచరిత బుధవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు, వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాల గురించి మాట్లాడారని ఇది సహించలేని టిడిపి జనసేన నాయకులు ఆమెను కించపరిచే విధంగా సామాజిక మధ్యమంలో పోస్టులు పెట్టడంతో మనస్థాపా నికి గురై రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుందన్నారు దోషులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ముఖ్యమంత్రి ఆమె ఇద్దరు కుమార్తెలకు రూ 20 లక్షలు చెల్లించడం జరిగిందన్నారు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరిస్తుందన్నారు. ముందుగా ఉపాధి హామీ నిధులు 60 లక్షలతో రావి చెట్టు సెంటర్ నుండి జయభారత్ కాలనీ వరకు నూతనంగా నిర్మించిన



సీసీ రోడ్డును ప్రారంభించారు కార్యక్రమంలో మండల అధ్యక్షులు బి వెంకటేశ్వర రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రెడ్డి త్రివేణి , సర్పంచ్ తోకల సరోజినీ నరసింహారావు, ఉప సర్పంచ్ ఉయ్యూరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు : టిడిపి జనసేన సోషల్ మీడియా కార్యకర్తలు చేసిన మానసిక దాడిని ఖండిస్తున్నామని రాష్ట్ర వైఎస్ఆర్సిపి మహిళ విభాగం జాయింట్ సెక్రెటరీ గుంటూరు శ్రీరెడ్డి అన్నారు. అమ్మ ఒడి పథకంతో లబ్ధి పొందానని చెప్పటమే ఆమె చేసిన తప్ప అని వారిని ప్రశ్నిస్తున్నామన్నారు. ఇలాంటి విషయా లను ప్రతిపక్షాలు రాజకీయ వేధింపులకు గురిచేసి అమాయకులైన పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయటం సరికాదన్నారు.



జెఎంజె విద్యార్థినులకు ఐసిఐసిఐ బ్యాంక్‌లో ఉద్యోగాలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్ :స్థానిక సుల్తానాబాద్ జెయంజె కళాశాలలో బుధవారం జరిగిన క్యాంపస్ డ్రైవ్ ఇంటర్వ్యూలో పలువురు విద్యార్థినులు ఎంపికయ్యారు. మార్చి 12 నుండి 13 వరకు జరిగిన ప్రాంగణ ఎంపికల్లో హైదరాబాద్‌కు చెందిన ఐసిఐసిఐ బ్యాంక్ సంస్థ 24 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ డాక్టర్ జి థెరసమ్మా తెలియజేశారు. ఏడాదికి రూ 2.5 లక్షల వేతనంతో వారిని ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ షైనీ తెలిపారు. బ్యాంక్ హెచ్‌ఆర్ సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ ఉద్యోగ కల్పనకు అందివచ్చిన అవకాశాలను విద్యార్థులు సద్వినియోగ ుపరుచుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ శారద మేరీ, ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ జి సుధాకరయ్య పాల్గొన్నారు.

వైఎస్ఆర్ చేయూత చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - కొల్లిపర

మహిళా అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని జిల్లా పరిషత్ చైర్పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టినా అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కొల్లిపర లోని జీవీఆర్ కళ్యాణమండపంలో శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ఆధ్వర్యంలో జగనన్న కాలనీ లేఔట్‌లో ఇళ్లపట్టాలందుకున్న లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు, వైయస్సార్ చేయూత పథకంలో అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు భీమవరపు పద్మావతి తాసిల్దార్ శ్రీనివాసరావు మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఆయా గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు మండల పార్టీ అధ్యక్షుడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

సెలూన్ చైర్లు అందజేత

ప్రజాశక్తి మంగళగిరి :మంగళగిరి పట్టణ 11,21, 25 వ వార్డులో నాయీబ్రాహ్మణలకు బుధవారం మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో సెలూన్ చైర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దామర్ల రాజు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు క్రీడా పరికరాలు ఏర్పాటు

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక బాలాజీరావు పేటలోని ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం భవిత కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడాసామగ్రిని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ బుధవారం ప్రారంభించారు. వార్డు కౌన్సిలర్ మొఘల్ రహ్మత్‌భేగ్ సహకారంతో విద్యార్థులకు క్రీడా సామగ్రిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పదంతో మొఘల్ రహ్మత్ భేగ్ చేస్తున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో కమిషనర్ బి.శేషన్న. వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, సునీల్, వై.సాంబశివరావు పాల్గొన్నారు.

మున్సిపల్ వర్కర్స్‌కు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి తెనాలి :పట్టణంలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమం బుధవారం పురపాలక సంఘం కౌన్సిల్ హాల్లో నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చైర్పర్సన్ టి రాధిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో నిత్యం భాగస్వాములుగా ఉన్న కార్మికులకు వస్త్రాలు పంపిణీ అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్‌ఓ డాక్టర్ కె హెలెన్ నిర్మల, అసిస్టెంట్ కమిషనర్ అనూష, శానిటరీ ఇన్స్పెక్టర్లు ఎ రామచంద్రరావు, డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని బ్రహ్మానందపురం కెసి వర్క్స్ హైస్కూల్లో బుధవారం స్థాణి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనం అందుతున్న తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో పాటు వారు కూడా భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను విద్యార్థులు ఉపయోగించుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ ఇ.డేవిడ్‌రాజు, పాఠశాల హెచ్‌ఎంపాల్గొన్నారు.

మహాత్మా గాంధీ ఆశ్రమానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి తెనాలి

పట్టణానికి చెందిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ సేవా శాంతి ఆశ్రమానికి రూ 25వేలు విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ డాక్టర్ కొలసాని రాంచంద్ మాట్లాడుతూ తన తల్లి కొలసాని సీతారామమ్మ పేరున, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఆశ్రమానికి ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు. సంస్థ రీజనల్ చైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మహాత్మా గాంధీ పేరున ఆశ్రమం నిర్వహిస్తూ వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తున్న రామలింగా చారి అభినందనీయులన్నారు. కార్యక్రమంలో తన్నీరు శ్రీనివాస్ బాబు, ఓంకార్ ప్రసాద్, సోమయ్య శాస్త్రి, వెంకట్ పాల్గొన్నారు.

16న మెగా లోక్‌అదాలత్

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

జిల్లాలోని అన్ని కోర్టుల్లో ఈనెల 16న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్టు జిల్లా ఎస్‌పి తుషార్ దూడి తెలిపారు. జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు త్వరత గతిన పరిష్కారం కొరకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం గురించి కక్షిదారులు అవగాహన కల్పిస్తూ ఇరు పక్షాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వీలు అయినంత వరకు ఎక్కువగా కేసు లను డిస్పోజల్ చేయాలని చెప్పి జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేయదగిన క్రిమినల్, సివిల్, రోడ్డు ప్రమాదాలు, కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులలో ఇరుపక్షాల సమ్మతితో పరిష్కరించాలని అదేవిధంగా ఎక్సైజ్ కేసులు, ఇతర కేసులు కూడా వీలైనంతవరకు ఎక్కువగా డిస్పోజల్ చేయాలని చేయాలని పోలీస్ అధికారులకు తెలిపారు.

ఆటో నగర్ ఏర్పాటుకు ప్రాధాన్యం

ఇఫ్తార్ సభలో అంబటి మురళీకృష్ణ

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణంలో నాలుగు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ఆటోనగర్ సమస్యను పరిష్కరిస్తానని వైసిపి పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీ కృష్ణ తెలిపారు. పొన్నూరులో ఆప్తమిత్ర సేవా సమితి చైర్మన్, వైసిపి నాయకుడు నన్నపనేని అంకినీడు చౌదరి ఏర్పాటుచేసిన రంజాన్ ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పొన్నూరు నియోజకవర్గ వైసీపీ ముస్లిం మైనార్టీ నేత షేక్ నాజర్ అధ్యక్షతన సబలో అంబటి మాట్లాడుతు మొదటి రెండు సంవత్సరాల్లో పొన్నూరులో అన్ని సౌకర్యాలు గల భూమిని కొనుగోలు చేసి ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఏపీ ఐఐసీ ద్వారా అభివృద్ధి చేసి అన్ని హంగులతో ఆటోనగర్ గా తీర్చి దిద్దుతామని ఆయన భరోసా ఇచ్చారు. తొలుత అంకినీడు చౌదరి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును మురళీకృష్ణ ప్రారంభించి నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముస్లింల సాంప్రదాయం బద్దంగా మురళీకృష్ణను సత్కరించారు.



పోలింగ్ కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి తెనాలి :పట్టణంలో పోలింగ్ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ బి శేషన్న బుధవారం పరిశీలించారు. పట్టణంలోని 33, 38, 39, 40 వార్డుల్లో 77, 78, 114 నుంచి 117 వరకు, అలాగే144 నుంచి 150 వరకూ గల పోలింగ్ స్టేషన్లను పరిశీలించి, సిబ్బంది తో మాట్లాడారు. విద్యుత్, తాగునీరు తదితర ఏర్పాట్లపై సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఏసిపి 2 సుబ్బారావు, డిఈలు, ఎంఈలు, టిపిఎస్, శానిటరీ ఇన్స్పెక్టర్‌లు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 16 మందికి, రూ.11 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. బుధవారం ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, వైఎస్ఆర్ సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మురుగుడు లావణ్య, వైఎస్ఆర్సిపి నాయకులు ఎం సుధారాణి, ఎస్ సునీత, ఎం మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాలలో చలివేంద్ర ప్రారంభం

ప్రజాశక్తి దుగ్గిరాల : మండల కేంద్రం దుగ్గిరాలలోని శివాలయం సెంటర్ వద్ద బుధవారం తెలుగు యువత ఆధ్వర్యంలో వేసవి చదివేంద్రాన్ని ప్రారంభించారు. చలివేంద్రాన్ని ప్రారంభిస్తూ రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగ కార్యదర్శి గూడూరు వెంకటరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చలివేంద్రాన్ని నిర్వహించటం హర్ష దాయకం అన్నారు. చలివేంద్రం వర్షాకాలం వచ్చేవరకు ప్రతిరోజు చల్లని మజ్జిగను ఉచితంగా పంపిణీ చేస్తారు.

స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి మంగళగిరి : గుంటూరు జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళగిరి షరాఫ్ బజార్లో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి మూడో రోజు చేరాయి. ఈ దీక్షకు మద్దతుగా బాపట్ల స్వర్ణకా సంఘ సభ్యులు అక్కడ స్వచ్ఛందంగా షాపులు మూసివేసి సంఘీ భావంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వర్ణకార సంఘం పి కిరణ్, నాయకులు ధనాలకోట వాసు,విజయవాడ నవ్యాంధ్ర స్వర్ణకార సంఘం అధ్యక్షులు జింక దివ్య నారాయణ, గోలి మురళి, బంగారు ఈశ్వరరావు, రామోజు వెంకటరమణ, విజయవాడ స్వర్ణకార సంఘం నాయకులు గుంటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య సురక్ష శిబిరం సందర్శన

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన ప్రజలను పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. పేదల ప్రజల ఆరోగ్యం కోసం సిఎం జగన్ అనేక ఆరోగ్య పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. అందులో భాగంగానే ప్రజల వద్దకే వైద్యులను పంపించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దర్శి విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీలో మహిళలకు సెల్ఫ్ డిఫెన్స్‌పై శిక్షణ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యం, ధైర్యం నింపడానికి స్కోప్ ఫౌండేషన్, ఉమెన్ స్టడీస్ ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ ఇస్తున్నట్లు స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ డి కొండలరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య పి .రాజశేఖర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ సమాజంలో మహిళపై జరిగే దాడులను ఎదుర్కోవడానికి సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ నేర్చుకోవటం ద్వారా ధైర్యంగా ఉండవచ్చన్నారు. స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్.కొండల రావు చేస్తున్న సేవను అభినందించారు. మహిళా అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె.వి శాంతిశ్రీ మాట్లాడుతూ ప్రత్యకంగా మహిళలకు సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమం నిర్వహించటం చాలా గొప్ప విషయం అని కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ జి. అనిత, ఆచార్య జి చెన్నారెడ్డి, డాక్టర్.మధు బాబు, డాక్టర్.చుక్కా జ్యోతి, డాక్టర్.వాణి, గోపి, తదితరులు పాల్గొన్నారు.



ప్రొఫెసర్ పాట్రిక్ ఫెలాన్‌ను సత్కరిస్తున్న వర్సిటీ అధ్యాపకులు

మానవ వనరుల ఎంపికలోనూ ఎఐ టెక్నాలజీ

విజ్ఞాన్ వర్సిటీలో 'ది ఫ్యూచర్ ఆఫ్ ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్' సదస్సులో ప్రొఫెసర్ పాట్రిక్ షెలాన్

ప్రజాశక్తి-గుంటూరు

భవిష్యత్‌లో ప్రపంచ మంతా ఏఐ (ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్) మయం కానుంద ని యూఎస్‌ఏలోని అరిజోనా స్టేట్ యూనివర్సిటీ మెకానికల్ అండ్ ఏరో స్పేస్ ఇంజినీరింగ్ అసిస్టెంట్ డీన్ ప్రొఫెసర్ పాట్రిక్ ఫెలాన్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ లోని స్కూల్ ఆఫ్ అడ్వాన్స్డ్ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీల సంయుక్త ఆధ్వర్యంలో 'ద ఫ్యూచర్ ఆఫ్ ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ అండ్ ఇంజినీరింగ్ ఎట్ అరిజోనా స్టేట్ యూనివర్సిటీ' అనే అంశంపై ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ పాట్రిక్ ఫెలాన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఏఐ, మెషిన్ లెర్నింగ్ స్కిల్స్ ఉంటేనే సంస్థలు అభ్యర్థుల వైపు చూసే పరిస్థితి నెలకొందన్నారు. సమీప భవిష్యత్‌లో ప్రపంచమంతా ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ చుట్టూ తిరుగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఇటీవల కొన్ని కంపెనీలు వారికి అవసరమైన మానవ వనరులను ఎంపిక చేయడంలో సైతం రిక్రూటర్లు ఏఐ టెక్నాలజీను ఉపయోగిస్తున్నారని వెల్లడించారు. ఏఐ టెక్నాలజీ మార్కెటింగ్ సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు వినియోగదారుల మనోభావాలను, వారి కొనుగోలు అలవాట్లను ముందే ట్రాక్ చేసి సంస్థలకు అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో యూఎస్‌ఏలోని అరిజోనా స్టేట్ యూనివర్సిటీ గ్రాడ్యుయేట్ అండ్ ఇంటర్నేషనల్ ట్రాన్స్‌ఫర్ రిక్రూట్‌మెంట్ అసోసియేట్ డైరక్టర్ చెస్తెర్ హెండర్సన్, యూఎస్‌ఏలోని అరిజోనా స్టేట్ యూనివర్సిటీ రెప్రెజెంట్ రోషన్ లాలన్, వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

హెటిరో కంపెనీలో చలపతి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఫార్మసీ కాలేజిలో హైదరాబాద్‌కు చెందిన హెటిరో ఫార్మా ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ బుధవారం ప్రొడక్షన్ విభాగంలో ఉద్యోగాలకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఎంపిక ప్రక్రియకు కంపెనీ ప్రొడక్షన్ విభాగం మేనేజర్ నవీన్, హెచ్‌ఆర్ ఆఫీసర్ శ్రీకాంత్, రాజేష్ హాజరై నిర్వహించారు. కళాశాల నుండి 55 మంది విద్యార్థులు హాజరు కాగా 14 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు తెలిపారు. ఎంపికైన వారికి రూ.3 లక్షల వార్షిక వేతనం దక్కుతుందన్నారు. ఆయా విద్యార్థులను చలపతి విద్యా సంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు, ప్రిన్సిపాల్ రామారావు అభినందించారు.

మేయర్ కావటి మనోహర్ నాయుడుకు అభినందన

ప్రజాశక్తి-గుంటూరు

చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి ఇంచార్జిగా నియమితులైన గుంటూరు నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అత్యధిక మెజారిటీతో గెలవాలని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ ఆకాంక్షించారు. మేయర్‌ను చిలకలూరిపేట ఇన్‌చార్జిగా నియమించిన సందర్భంగా ఆయనను స్థానిక సంపత్ నగర్‌లోని ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, బొకేతో సత్కరించి అభినందించారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక మేజారిటీతో గెలావలని, ముఖ్యమంత్రి అందజేసిన సంక్షేమ పథకాలే అభ్యర్థులను గెలిపిస్తాయని తెలిపారు.



మేయర్‌కు బొకే అందచేస్తున్న అప్పిరెడ్డి, మద్దాళి గిరిధర్

నామినేషన్ల చివరి రోజు వరకూ ఓటుకు దరఖాస్తులు

రాజకీయ పార్టీలతో సమావేశమైన కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పూర్తి స్థాయిలో సన్నద్ధత ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, నగర కమిషనర్ కీర్తి చేకూరి, డిఆర్‌ఓ పెద్ది రోజాతో కలసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయటానికి అవసరమైన ఎఫ్‌ఎస్టీ, ఎస్‌ఎస్టీ, సెక్టార్ అధికారులను నియమించి శిక్షణను ఇవ్వటం జరిగిందన్నారు. ఎన్ఫోర్స్మెంట్ ఏజన్సీలైన అదాయపన్ను శాఖ, రాష్ట్ర పన్నుల శాఖ, సెబ్, పోలీస్, ఎక్సైజ్, ఫారెస్ట్, ఆడిట్ శాఖల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించటం జరిగిందన్నారు. ఎన్నికల సిబ్బంది, ఈవిఎంల భద్రత తదితర అంశాలపై తీసుకున్న చర్యలు వివరించారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి వివిధ ప్రక్రియలను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూంను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నామినేషన్ల చివరి రోజు వరకు నూతన ఓటుకు దరఖాస్తులు తీసుకోవటం జరుగుతుందని, వీటిని నిర్దేశిత సమయంలో పరిష్కరించి ఓటర్ల జాబితాలో అప్డేట్ చేయటం జరుగుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛయుత వాతవారణంలో సజావుగా కొనసాగేలా జిల్లా యంత్రాంగానికి రాజకీయపార్టీలు పూర్తి సహకారం అందించాలన్నారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీకుమారి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మి, ఆర్డీవో పి శ్రీకర్, రాజకీయ పార్టీల నుండి ఆప్ నాయకులు డాక్టర్ టి.సేవాకుమార్, బిఎస్‌పి నాయకులు సిహెచ్.వాసు, బిజెపి నాయకులు ఆర్.భాస్కరరావు, సిపియం నాయకులు వై.కృష్ణకాంత్, కాంగ్రెస్ నాయకులు బి.సునీల్, టిడిపి నుండి శివరామయ్య, వైసిపి నుండి ఎ.జోసఫ్‌కుమార్ పాల్గొన్నారు.



అవగాహన కోసం ఈవిఎంలు అందజేత

ప్రజాశక్తి-గుంటూరు

రానున్న సాధారణ ఎన్నికల నిర్వహణపై ముందస్తు ఏర్పాట్లను దృష్టిలో పెట్టుకొని జిల్లాలోని ఏడు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన ప్రిసైడింగ్ అధికారులు , అసిస్టెం ట్ ప్రిసైడింగ్ అధికారు లు , సెక్టోరల్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు కంట్రోల్ యూనిట్లు, ఈవియంలు, వీవీప్యాట్లపై అవగాహన కల్పించే నిమిత్తం ఒక్కో నియోజకవర్గానికి 18 కంట్రోల్ యూనిట్లు, ఈవియంలు, వీవీప్యాట్ల చొప్పున కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అందజేశారు. బుధవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయ ఈవియం గోడౌన్ నుండి రిటర్నింగ్ అధికారులకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, నగర కమిషనర్ కీర్తి చేకూరి డీఆర్‌ఓ పెద్ది రోజా, ఆర్డిఓ శ్రీఖర్‌లతో కలసి పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంపిణీ చేసిన కంట్రోల్ యూనిట్లు, ఈవియంలు, వీవీప్యాట్లు నియోజకవర్గాల్లో అవగాహన కోసం మాత్రమే ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఓటింగ్ పరికరాలు పోలీసు బందోబస్తుతో ఆయా నియోజకవర్గాలకు తీసుకువెళతారని, ప్రోటోకాల్ ప్రకారం వీటిని సురక్షితంగా భద్రపరచడం జరుగుతుం దన్నారు. అవగాహన కార్యక్రమాలు పూర్తి అయిన తరువాత ఈ ఓటింగ్ యంత్రాలను ప్రత్యేకంగా భద్రపరచడం జరుగుతుందని తెలుపుతూ, వీటిని ఓటింగ్ కోసం వినియోగించడం జరగదని తెలిపారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



రిటర్నింగ్ అధికారులకు ఇవిఎంలు, ఇతర సామాగ్రి అందచేస్తున్న కలెక్టర్ తదితరులు

74,385 దరఖాస్తులు పరిష్కారం

ప్రజాశక్తి-గుంటూరు

ఎస్ఎస్ఆర్ 2024 తుది ప్రచురణ అనంతరం ఫారం - 6 , 7, 8లకు సంబంధించి ఇప్పటి వరకూ అందిన 81,505 దరఖాస్తులలో 74,385 పరిష్కరించడం జరిగిందని, మిగిలిన 7,120 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సక్రమంగా విచారించి ఈఆర్‌ఓలు పరిష్కరించేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ముఖేష్‌కుమార్ మీనా సార్వత్రిక ఎన్నికల సన్నద్ధత ఏర్పాట్లు, ఓటరు దరఖాస్తుల పరిష్కారం, ఓటర్ల గుర్తింపు కార్డుల పంపిణీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిం చారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఎస్పీ తుషార్ దూడీ, జేసీ రాజకుమారి, నగర కమిషనర్ కీర్తీ చేకూరి, డిఆర్‌ఓ పెద్ది రోజా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లాకు వచ్చిన ఎపిక్ కార్డులను పోస్టల్ డిపార్టుమ్మెంట్ ద్వారా ఎప్పటికప్పుడు పంపిణీ చేస్తున్నామని, జిల్లా కంట్రోల్ రూం, కంప్లైయిట్ మేనేజ్మెంట్, రిపోర్టింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్, సోషల్ మీడియా సెల్ ఏర్పాటు, ఎన్ఫోర్స్మెంట్ ఎజెన్సీలకు నోడల్ అధికారుల నియమించటం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాల పనులు పూర్తి చేయటం జరిగిందని ముఖేష్ కుమార్ మీనాకు జేసీ వివరించారు. సమావేశంలో ఆర్డిఓ శ్రీఖర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీకుమారి, స్వాతి, గంగరాజు , జిల్లా ఉపాధి అధికారి రఘు , జిల్లా అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మయ్య

భారాలు మోపుతున్న బిజెపిని ఓడించండి

ప్రజాశక్తి-గుంటూరు :రవాణా రంగ కార్మికులపై భారాలు మోపుతున్న బిజెపిని ఎన్నికల్లో ఓడించాలని ఆలిఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర విస్తత స్థాయి సమావేశం పాత గుంటూరులోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఎన్.శివాజీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి రవాణా రంగంపై పెద్ద ఎత్తున దాడి చేస్తూ, 2019 మోటార్ వాహన చట్టాన్ని తీసుకొచ్చి అధిక భారాలను మోపుతుందని, ఫీజులో పెనాల్టీల పేరుతో పెద్ద ఎత్తున భారాలు మోపుతుందన్నారు. రవాణా రంగాన్ని ఆర్థిక వనరుగా భావించి రవాణా రంగ కార్మికుల శ్రమను దోచుకుంటున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. న్యాయ సంహిత చట్టాల పేరుతో వస్తున్న నూతన విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్ మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచుతూ భారాలు మోపుతున్న బిజెపి విధానాలను ఎన్నికల సందర్భంలోనే ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జి. శ్రీనివాసులు, పోలినాయుడు, ప్రభాకర్, బి.లక్ష్మణరావు, రఫీ, రాజా, హరిపోతురాజు, గోపి, కొండలు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుండి ఉద్యోగుల సర్వీసెస్ గ్రీవెన్స్ వారోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ గ్రీవెన్స్ వారోత్సవాలు మార్చి 15వ తేదీ నుండి మార్చి 22వ తేదీ వరకు ఏపీజీఈఏ గుంటూరు జిల్లా కార్యాలయంలో వారం రోజుల పాటు ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చాంద్ బాష తెలిపారు. బుధవారం నగరంపాలెంలోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వారోత్సవాలు అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు సర్వీసు నిబంధనలకు సంబంధించినవి అయినందున అందరూ వినియోగించుకోవాలని కోరారు. ప్రతి గ్రీవెన్స్‌ను పరిష్కరించటానికి నలుగురు నిపుణులతో కమిటీ వేసి పరిష్కారం చేస్తామని, సంబంధిత శాఖాధికారుల వద్దకు తీసుకుని వెళ్ళి పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్‌బాష, జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, నగర అధ్యక్షులు నా గేశ్వరరావు, సాయి అభిజిత్, జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చాంద్‌బాషా